Published from Vijayawada PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ Vijayawada

సంపుటి:14 | సంచిక:153 | సోమవారం | అక్టోబరు 27, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల: 3 రూ

Vol.No.14 | Issue No.153 | Monday | 27, October 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | PageS :10 | Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana



# తోపుదుర్తి బ్రదర్స్ తోపులేనా!?

○ప్రభుత్వం ఏదైనా వారి అనుచర గణందే హవా○నిజమేనంటున్న దిగువ శ్రేణి కూటమి నేతలు ○పలు మండలాల్లో వారివే పనులు రూ, కోట్లలో బిల్లులు○కమిట్మెంటే కారణమంటూ సర్వత్ర ఆరోపణలు ○పైపైనే ప్రజా ప్రతినిధి విమర్శనాస్త్రాలు ఆ మాటల్లో సందేహాలేన్నో?

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి,
అనంతపురం :

ఆయనో బ్రాండ్, ఆ బ్రాండే ఆ కుటుంబానికి ఓ సంపద, సీమ ప్రాంతంలో అరాచకాన్ని అంతమొం దించి అన్ని వర్గాల్లో గుర్తింపు తెచ్చుకుంటూ తనకంటూ ఓ బ్రాండ్ సృష్టించుకున్నా డు. ఆ బ్రాండ్ ఆయన వంశానికి లెక్కలేనన్ని రూ, కోట్లు అటు ఇటు వంద తరాలు కూర్చుని తిన్న తరగని సంప దతో పాటు రాజకీయంగా ఎదిగేలా అన్ని చేసేసి భౌతికంగా లేకున్నా సీమ ప్రాంత ప్రజల హృద యాల్లో నిలిచి పోయాడు. అప్పటి కాలంలోనే కాదు ఇప్పటి కాలంలో కూడా భౌతికంగా ఆ మహానుభావుడు లేకున్నా ఆయన చేసిన సేవలను ఎందరో గుర్తు చేసుకుంటున్నారు. ముక్కు సూటిగా చెప్పాలంటే ఆయన ఎవరో కాదు పరిటాలరవన్న.

సీమలో ఎగిసిన కెరటం. ఆయన పేరు గట్టిగా చెప్పాలన్న పలువురు ముఖ్య నేతల సైతం భయపడిన సందర్భా లేన్నో. ఎంత ఉన్నా ఎన్ని రూ,కోట్ల ఆస్తులున్న ఆ కుటుంబానికి 2019లో ఓటమి తప్పలేదు. అప్పుడే తొలిసారిగా రాష్ట్రాడుకు ప్రజాప్రతినిధులుగా వచ్చారు తోపుదుర్తి బ్రదర్స్. ఏం చేశారూ ఆ నియోజకవర్గానికి అన్నది ఇక్కడ అప్రస్తుతం. ప్రతి నిత్యం మీడియా ఎదుట రాష్ట్రాడు ప్రజా ప్రతినిధి అయిన పరిటాల సునీత చేస్తున్న వ్యాఖ్యల్లో ఎంతవరకు వాస్త వాలు ఉన్నాయో అన్నది మాత్రం ఆమెకే తెలుసునన్న గుస గుసలు వినిపిస్తున్నాయి.

2లో





# సిద్ధం కండి

## మొంథా నుండి ఏ నష్టం జరగకూడదు

✠విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు✠తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి✠రోడ్లు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణ మరమ్మతులు✠అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :

మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. వాయుగుండం 28వ తేదీ ఉదయం నాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ ప్రాంతం వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు.

2లో



# రేపు నేను ఉంటానో ఉండనో నాకు తెలియదు

✠ నా మీద విపరీతమైన ఒత్తిడి ఉంది
✠ తప్పు చేసిన వారిని తప్పకుండా దేవుడు శిక్షిస్తాడు

2 పేజీలో

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి

గతంలో పరకామణిలో జరిగిన 100 కోట్లు అవినీతి పైన గతంలో మీడియా ముందు నేను లేవరెత్తిన అక్రమాల పైన ప్రెస్ మీట్స్ పెట్టవద్దు అంటూ వ్యక్తిగతంగా ఒత్తిడి తెస్తూ నన్ను టార్గెట్ చేస్తూ చేస్తున్నారు. అని కన్నీరు మున్నీరైనా భాను ప్రకాష్ రెడ్డి. మీడియాతో మాట్లాడుతూ" భాను ప్రకాష్ రెడ్డి గత 20 సంవత్సరాలుగా స్వామి వారి చెంత భక్తి శ్రద్ధలతో అంకిత భావంతో పనిచేస్తున్నాను అక్కడ జరిగే అక్రమాలు, అన్యాయాలను స్వామి వారి భక్తుడిగా కాపలా దారుడిగా కుక్క లాగ స్వామి వారికి నేను సేవ చేస్తూ అక్కడ జరుగుతున్నటువంటి

## మొంథా తుపాను ప్రభావం... విద్యాసంస్థలకు సెలవు

ప్రజాభూమిప్రతినిధి,
అమరావతి:-

'మొంథా' తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై అత్యధికంగా ఉంటుందని వాతావరణ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. దీని ప్రభావంతో రాష్ట్ర వ్యా ప్తంగా భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉండ డంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పలు జిల్లాల్లోని పాఠశాలలకు సెలవులు ప్రకటించింది.

### తుపాను.. నిర్మలా సీతారామన్ పర్యటన వాయిదా

తుపాను నేపథ్యంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటన వాయిదా వేశారు. నిర్మలా సీతారామన్ అమరావతిలో ఒకే రోజున 12 జాతీయ బ్యాంకుల ప్రాంతీయ ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి. అయితే, తాజా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు.



# అప్రమత్తతే నష్ట నివారణలో కీలకం

✠ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మొంథా తుఫాన్ ప్రాంతీయ ప్రత్యేక అధికారి ఆర్.పి. సిసోడియా ✠గరిష్ట స్థాయిలో ఆహార నిల్వలు సిద్ధం ✠విభిన్న శాఖల మధ్య సమన్వయంతో ఆస్తి, ప్రాణ నష్టం నివారణ

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

మొంథా తుఫాన్ దృష్ట్యా జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమ త్తంగా ఉండాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జిల్లా మరియు ప్రాంతీ య ప్రత్యేక అధికారి ఆర్.పి.సిసోడియా అన్నారు. జిల్లా పరిస్థితులపై సమీక్షించుటకు ఆదివారం గుంటూరు విచ్చేసిన ప్రత్యేక అధికారి కంట్రోల్ రూమ్ కార్యకలాపాలను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాల యంలో సమీక్షించారు. తీవ్ర తుఫానుగా పరిణామం చెందుతున్న తరుణం లో పూర్తి అప్రమ త్తంగా ఉండాలని, ఆహార నిలువ లు సిద్ధం గా ఉంచాలని ఆదేశిం చారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరు ఉండరాదని అన్నా రు. బలహీ నంగా ఉన్న గోడలు, పూరి గుడిసెలు వంటి వాటిని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. బలహీనంగా ఉన్న చెట్లు, పడిపోవడానికి అవకా శం ఉన్న చెట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ రంపాలు (పవర్ సాస్) సిద్ధంగా పెట్టుకుని చెట్లు పడితే తక్షణం తొలగించుటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. గండి పడుటకు అవకాశం ఉన్న ప్రదేశా లను గుర్తించి వెంటనే గండి పూడ్చుటకు చర్యలు చేపట్టా లని ఆదేశించారు.

2లో



# సాంకేతికత సాయంతో తుఫాను నష్ట నివారణకు చర్యలు చేపట్టాం

✠గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు చేపట్టాం✠ఎటువంటి ప్రాణ, పశు, ఆస్తి నష్టం జరగకుండా అధికారులను అప్రమత్తం చేశాం✠హోమ్ మంత్రి వంగలపూడి అనిత

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి;

అత్యాధునిక సమాచార సాంకేతికత సాయంతో 'మొంథా' తుపాను నష్ట నివారణకు అన్ని ముందస్తు చర్యలను చేపట్టడం జరిగిందని రాష్ట్ర హోమ్ మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఆదివారం తాడేపల్లి లోని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరము ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ మొంథా తుపాను నేపథ్యంలో ప్రభుత్వం హై అలెర్ట్ గా ఉందన్నారు.

2లో

# మహా నగరాల తరహాలో "అనంత"కు ఆస్పత్రులొస్తున్నాయి

ప్రజలకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి



✠సిమ్స్ ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ✠అన్ని వర్గాల వారికి సేవలందించేలా చూడాలన్న ఎమ్మెల్యే ✠సిమ్స్ ను ప్రారంభించిన వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ ✠అనంతకు అత్యాధునిక వైద్య సౌకర్యాలు రావడం శుభ పరిణామం : ఎంపీ అంబికా





ప్రజాభూమి, అనంతపురము

మహానగరాల తరహాలో అత్యాధునిక వైద్య సదుపాయలతో అనంతపురం నగరంలో ఆసుపత్రులు ఏర్పాటవుతున్నాయని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం జిల్లా కేంద్రం సమీపంలోని బళ్లారి రోడ్డునందు అత్యాధునిక వైద్యం సదుపాయాలతో నిర్మించిన సిమ్స్ (సాయి నాథ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

2లో

# తోపుదుర్తి బ్రదర్స్ తోపులేనా!?

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి, అనంతపురం :
ఆయనో బ్రాండ్, ఆ బ్రాండే ఆ కుటుంబానికి ఓ సంపద, సీమ ప్రాంతంలో అరాచకాన్ని అంత మొందించి అన్ని వర్గాల్లో గుర్తింపు తెచ్చుకుంటూ తనకంటూ ఓ బ్రాండ్ సృష్టించుకున్నాడు. ఆ బ్రాండ్ ఆయన వంశానికి లెక్కలేనన్ని రూ, కోట్లు అటు ఇటు వంద తరాలు కూర్చుని తిన్న తరగని సంపదతో పాటు రాజకీయంగా ఎదిగేలా అన్ని చేసేసి భౌతికంగా లేకున్నా సీమ ప్రాంత ప్రజల హృదయాల్లో నిలిచి పోయాడు. అప్పటి కాలంలోనే కాదు ఇప్పటి కాలంలో కూడా భౌతికంగా ఆ మహానుభావుడు లేకున్నా ఆయన చేసిన సేవలను ఎందరో గుర్తు చేసుకుంటు న్నారు. ముక్కు సూటిగా చెప్పాలంటే ఆయన ఎవరో కాదు పరిటాలరవన్న.

సీమలో ఎగిసిన కెరటం. ఆయన పేరు గట్టిగా చెప్పాలన్న పలువు రు ముఖ్య నేతల సైతం భయపడిన సందర్భా లేన్నో. ఎంత ఉన్నా ఎన్ని రూ,కోట్ల ఆస్తులున్న ఆ కుటుంబానికి 2019లో ఓటమి తప్పలేదు. అప్పుడే తొలిసారిగా రాప్తాడుకు ప్రజాప్రతినిధులుగా వచ్చారు తోపుదుర్తి బ్రదర్స్. ఏం చేశారూ ఆ నియోజకవర్గానికి అన్నది ఇక్కడ అప్రస్తుతం. ప్రతి నిత్యం మీడియా ఎదుట రాప్తాడు ప్రజా ప్రతినిధి అయిన పరిటాల సునీత చేస్తున్న వ్యాఖ్య ల్లో ఎంతవరకు వాస్తవాలు ఉన్నాయో అన్నది మాత్రం ఆమెకే తెలుసునన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.ఎందుకంటే కూటమి ప్రభుత్వం వారిదైనప్పటికీ ఏ విధంగా కూడా ఏ దిశగా కూడా సూటిగా వారికి తగిలేలా ప్రభుత్వంతో చర్చలు జరిపి విచారణకు పోయిన సందర్భాలే లేవు. అయినా అదంతా లేకున్నా నిత్యం మీడియాలో వారు తోపులా తురుములా అంటూ వల్లే వేస్తూనే ఉండటం అందరికి విధితమే. ఆమె మాటలకు తగ్గట్టుగానే లోలోన పలువురు పలువురి వద్ద పలుచోట్ల అదే కూటమి పార్టీ శ్రేణులు తోపుదుర్తి బ్రదర్స్ తోపులే సందేహమేమీ అన్నట్లుగా సంభాషించుకున్నట్లు కూడా తెలియవస్తోంది అందుకు గల కారణాలను ఒకింత పరిశీలన చేస్తే తోపుదుర్తి బ్రదర్స్ ముగ్గురు ముగ్గురే. రాజశేఖర్, చందు, ప్రకాష్.

అయితే ఈ ముగ్గురిలో జనంలో ఎక్కువగా నానుడి ఉన్న వ్యక్తులు తోపుదుర్తి చందు, తోపుదుర్తి ప్రకాష్, ఎందుకు అని ఎవరికైనా సందేహం కలగవచ్చు. వీరు 2019లో అధికారం లో ఉన్న సమయంలో మాటలకే కాదు చేతులకు కూడా పని పెట్టారు. వైసిపి పార్టీ నుండి టిడిపిలోకి పోయిన వారి మీద వారు ఏమి చేశారో అక్కడి ప్రజలకు ఇరు పార్టీల నాయకుల కు విదితమే. ఈ విషయం ద్విపార్టీ నేతలకు, పార్టీ శ్రేణులకు తెలిసిన విషయమే. ఇదే కాదు ఎన్నో భూ ఆక్రమణ, అమ్మ పాల డైరీ పేరుతో పలువురు గ్రామీణుల నుండి బలవం తంగా భూములు తీసుకున్నారనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఇక జాకీ పరిశ్రమ విషయానికి వస్తే వారు వెళ్లగొట్టారో లేదో తెలియ దు గాని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చి పదహారు నెలలు గడిచిపోతున్న మళ్లీ ఎందుకు ప్రయత్నించలేదని జనం అంటు న్నారు. ఇది ఒకటే కాదు మాటలకు పని పెట్టారు అని చెబుతున్నారే ఆ మాటలు ఏమిటి అంటే మరీ ముఖ్యంగా తోపుదుర్తి చందు తాము మళ్లీ అధికారంలోకి వస్తే నారా లోకేష్, చంద్రబాబును ఉండనివ్వమని బహిరంగంగా మీడియాతో సవాల్ కూడా విసిరనది తెలిసినదే ఈ విషయం పరిటాల సునీతకు కూడా తెలుసు.మరి ఆమె వీరి మీద ప్రభుత్వానికి ఏమి సమాచారం ఇచ్చింది ఏ దిశగా చర్యలకు అడుగులు వేసింది అన్నదే ప్రస్తుతం పెద్ద చర్చనీ యాంశంగా మారింది.

అది చేశారు ఇది చేశారని పైపై మాటలు తప్ప వారి మీద కూటమి ప్రభుత్వ పరంగా కానీ, న్యాయం పరంగా గాని చర్యలకు ఎలాంటి ముందడుగు వేయలేదన్న బహిరంగ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉంటే ఆ నియోజకవర్గంలో లోపాయికారి రాజకీయాలు నడుస్తున్నాయని కూటమిపార్టీతో పాటు వైసీపీ పార్టీలో కూడా ఊకదంపుడు చర్చ నడుస్తోంది. ఎవరీ రమణా రెడ్డి? కాంట్రాక్ట్ పనులతో గత వైసిపి ప్రభుత్వం లో హవా సాగించిన ఈ రమణారెడ్డి, ప్రస్తుతం కూటమి పార్టీలో కూడా రాప్తాడు నియోజకవర్గం లోని పలు మండలాల్లో కాంట్రాక్ట్ పనులతో తన హవాసాగి స్తున్నాడు. ఎవరు ఇతనుఅంటే తోపు దుర్తి బ్రదర్స్ చిన్నాన్న కొడుకు అని తెలిసింది.

కమిట్మెంట్ రాజకీయాల్లో భాగంగానే ఇతనికి సంబంధించిన పాత పనులకు ( వైసీపీ ప్రభు త్వంలో చేసినవి ) బిల్లులు సైతం చెయ్యండని ప్రస్తుత ప్రజా ప్రతినిధి పరిటాల సునీత దగ్గరుండి అధికారు లకు ఆదేశాలు జారీ చేసిందని, ఇదే కాక రాప్తాడు పరిధిలోని కనగానపల్లి, రామగిరి, ఆత్మకూరు లతోపాటు పలు మండలాల్లోను కాంట్రాక్ట్ పనులతో పెద్ద పీట వేసి ఏ కాంట్రాక్టర్ కు చెల్లించనంత రూ, కోట్లలో పెద్ద మొత్తంలో బిల్లుల చెల్లింపు పై ఆ నియోజకవ ర్గంలో పెద్ద దుమారం రేగుతుంది.

ఇది కాదా లోపాయికారి రాజకీయం అంటూ విమర్శలు తారా స్థాయికి చేరుతున్నాయి. ఆ తోపుదుర్తి కుటుంబానికి చెందిన రమణ రెడ్డి కి మించిన మరో కాంట్రాక్టర్ ఆమెకు దొరకలేదా, క్లాస్ వన్ కాంట్రాక్టర్లుగా ఎందరో ఉన్నప్పటికీ, నియోజవర్గంలో పనులు చేసి బిల్లులు రాక ఎందరో కాంట్రాక్టర్లు తల్లడిల్లుతున్న ఆ కుటుంబానికి చెందిన ఆ రెడ్డికే నియోజకవ ర్గంలో పనులు సకాలంలో బిల్లులు చెల్లింపు తోనే తోపుదుర్తి బ్రదర్స్ తోపులే 'నా ' అని రాప్తాడు నియోజకవర్గంలో తారాస్థాయిలో చర్చ నడుస్తుంది.

**మరో రాజకీయ విశ్లేషణాత్మక కథనంతో వచ్చే సంచికలో... చూద్దాం**

# సంపాదకీయం

## H-1B ఆమోదం ఉన్నా అమెరికా ప్రవేశానికి ఆటంకం

అమెరికాలో పనిచేస్తున్న అంతర్జాతీయ ప్రొఫెషనల్స్ ఇప్పుడు కొత్త H-1B వీసా ఫీ విధానం కారణంగా తీవ్ర అయోమయంలో పడ్డారు. గత నెలలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రకటించిన ఈ కొత్త నిబంధన, కొందరు వీసా హోల్డర్లు H-1B ఆమోదం పొందినప్పటికీ అమెరికాకు తిరిగి రావడాన్ని కష్టతరం చేస్తోంది.సాధారణంగా, H-1B స్థితికి మారిన వారికి USCIS ఇచ్చే I-797A ఆమోద పత్రం అమెరి కాలోనే వారి ఉద్యోగాన్ని కొనసాగించ డానికి సరిపోతుంది. కానీ, ఆ వీసా హోల్డర్ అమెరికాను విడిచి స్వదేశానికి వెళ్లినప్పుడు, తిరిగి ప్రవేశించడానికి తప్పని సరిగా అమెరికన్ కాన్సులేట్‌లో వీసా స్టాంప్ పొందాలి.రెడిట్‌లో ఒక విదేశీ ఉద్యోగి పంచుకున్న అనుభవం ఈ గందరగోళానికి నిదర్శనం. F-1 విద్యార్థి వీసా నుండి H-1B స్థితికి మారిన ఆయన, కుటుంబ అత్యవసర పరిస్థితుల కారణంగా స్వదేశా నికి వెళ్లి, తిరిగి రావడానికి ప్రయత్నించగా, వీసా స్టాంప్ లేకపోవడంతో అమెరికా వెలుపలే చిక్కుకుపోయారు.



ఆయన I-797A పత్రం 2027 వరకు చెల్లుబాటు అయినప్పటికీ, ఆ పత్రం ఒక్కటే సరిపో లేదు. $100,000 'న్యూ పిటిషన్ ఫీ' అడ్డం కి సదరు ఉద్యోగిని తిరిగి నియమించడానికి కంపెనీ సిద్ధంగా ఉన్నా, ఆయన అమెరికా విడిచి వెళ్లిన తర్వాత పాత H-1B పిటిష న్‌ను ఉద్యోగదారు వెనక్కి తీసుకోవడంతో , ఆయన H-1B స్థితి చెల్లదని స్పష్టమైంది. ఇప్పుడు తిరిగి ప్రవేశించాలంటే, కొత్తగా 'కాన్సులర్ ప్రాసెస్' చేయాలి.ఈ కొత్త ప్రాసెస్ కింద, ఉద్యోగదారు $100,000 "న్యూ పిటిషన్ ఫీ" చెల్లించాల్సి వస్తుందని సమాచారం. ఇది ట్రంప్ ప్రభుత్వ కొత్త వీసా విధానంలో అత్యంత వివాదాస్పద అంశంగా నిలుస్తోంది. మాటలలో చెప్పాలంటే, కాగితంపై ఉద్యోగి వీసా 'ఆమోదం పొందినది' గా ఉన్నా, ఈ భారీ ఫీజు అడ్డంకిగా మారింది. కంపెనీలు, ఉద్యోగుల్లో చట్టపరమైన అయోమయం ఈ అసాధారణ నిబంధన US కంపెనీలను కూడా అయోమయంలో పడేసింది. $100,000 ఫీజును కంపెనీ చెల్లించాలా లేక ఉద్యోగి చెల్లించాలా అనే విషయంలో స్పష్టత లేదు. స్పష్టత లేకపోవడంతో, విదేశాల్లో ఉన్న తమ ఉద్యోగుల వీసా పునరుద్ధరణ ప్రక్రియను చాలా సంస్థలు నిలిపివేశాయి.కేవలం I-797A పత్రం మాత్రమే ఆధారంగా అమెరికాకు తిరిగి వెళ్లడం సాధ్యం కాదని H-1B హోల్డర్లు రెడిట్‌లో చర్చిస్తున్నారు.

న్యాయ సవాళ్లు - కొంత ఆశ మిగిలింది ఈ కొత్త ఫీజు విధానంపై అమెరికాలో న్యాయప రమైన సవాళ్లు మొదలయ్యే అవకాశం కనిపి స్తోంది. కొన్ని వర్గాలు ఈ $100,000 ఫీ విధానం అధ్యక్షుడి అధికారానికి మించిన చర్య అని వాదిస్తూ, దీనిపై న్యాయపరమైన చర్యలకు సిద్ధమవుతున్నాయి. ఈ చట్టపర మైన సవాళ్లు విజయం సాధిస్తే, వైట్ హౌస్ ఈ కొత్త ఫీని వెనక్కి తీసుకోవాల్సి రావచ్చు. అలా జరిగితే, ప్రపంచవ్యాప్తంగా విదేశాల్లో చిక్కుకుపోయిన వేలాది నైపుణ్య ఉద్యోగు లకు తిరిగి అమెరికాలో పనిచేసే అవకాశం లభించే అవకాశం ఉంది.

ప్రస్తుతానికి, వీసా ఆమోదం ఉన్నా, స్టాంప్ కోసం ప్రయ త్నించేవారు లేదా స్వదేశం వెళ్లి తిరిగి రావాలనుకునే వారు ఈ కొత్త ఫీజు నిబంధన, చట్టపరమైన సవాళ్ల ఫలితం కోసం ఉత్కంఠగా ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

# సిద్ధం కండి

మొదటిపేజీ తరువాయి

గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర జిల్లాలలో మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి... తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టా లను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని స్పష్టం చేశారు.

పవర్ సా, జేసీబీలు, క్రేన్లు సిద్ధం చేయండి : రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. అయితే తుఫాన్ రక్షణ చర్యలపై ఇప్పటివరకు 11 సార్లు సమీక్షా సమావే శాలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. జాతీయ రహదారు లపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్‌లు - పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

సముద్రంలో పడవలు వెనక్కి రప్పించండి : మరోవైపు పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ-ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈసారి మొంథా తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొ నేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని... ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

# తుఫాను "మోన్థా"పై ప్రభుత్వ సన్నద్ధత

## – అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులు నియామకం సమన్వయ బాధ్యతల్లో సిసోడియా, అజయ్ జైన్ కీలక పాత్ర

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్రత పెంచుకుంటూ తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. అక్టోబర్ 28న "మోన్థా" అనే తీవ్ర తుఫాను రూపంలో ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అప్రమత్తమైంది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తీర ప్రాంత జిల్లాల న్నింటికీ సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. వీరు తక్షణమే తమ తమ జిల్లాలకు చేరుకొని సైక్లోన్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి, కలెక్టర్లతో సమన్వయంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆర్.పి. సిసోడియాను తూర్పు తీర ప్రాంతాల జోనల్ ఇన్‌చార్జిగా నియమించారు. ఆయన పశ్చిమ గోదావరి జిల్లా నుండి చిత్తూరు వరకు సహాయక చర్యలను పర్యవేక్షిస్తారు. అజయ్ జైన్‌కు శ్రీకాకుళం జిల్లా నుండి కోనసీమ జిల్లాల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ఈ ప్రాంతాల్లో తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.ఇతర జిల్లాలకు కూడా ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. కె.వి.ఎన్. చక్రధరబాబు (శ్రీకాకుళం), పట్టణశెట్టి రవి సుబాష్ (విజయ నగరం), నారాయణ భరత్ గుప్తా (మన్యం), వదరేవు వినయ్ చంద్ (ఏఎస్ఆర్), కె. కన్నా బాబు (తూర్పు గోదావరి), వి.ఆర్. కృష్ణ తేజా (కాకినాడ), విజయరామరాజు (కొనసీమ), వి. ప్రసన్న వెంకటేశ్ (పడమర గోదావరి), కాంతిలాల్ దాండే (ఏలూరు), అమ్రపాలి కాట (కృష్ణా), శశిభూషణ్ కుమార్ (ఎన్టిఆర్), ఎం. వేను గోపాల్ రెడ్డి (బాపట్ల), కోనా సశిధర్ (ప్రకాశం), డా. ఎన్. యువరాజ్ (నెల్లూరు), పి. అరుణ్ బాబు (తిరుపతి), పి.ఎస్. గిరీశా (చిత్తూరు) జిల్లాలకు ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు. వీరు తుఫాను సమయంలో ఉపశమన, రక్షణ, సహాయక చర్యలను సమన్వయంగా నిర్వహించాలి. ప్రతి బాధిత కుటుంబానికి సాయం చేరేలా పర్యవేక్షించాలి. తుఫాను అనంతరం నష్టాల అంచనా, పరిహారం పంపిణీ, సాధారణ జీవనం పునరుద్ధరణ వరకు ఈ అధికారులు తమ బాధ్యతలు కొనసాగిస్తారు.వీరు అన్ని శాఖల మధ్య (రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇంధనం, రోడ్లు & భవనాలు, నీటివనరులు, ఆరోగ్యం) సమన్వయం తో పనిచేయాలని సూచించారు. అనుభవజ్ఞులైన అధికారులు సిసోడియా మరియు అజయ్ జైన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం తుఫాను "మోన్థా" ప్రభావాన్ని తగ్గించే దిశగా పటిష్టంగా ఏర్పాట్లు చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పుకార్లను నమ్మవద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

# సాంకేతికత సాయంతో తుఫాను నష్ట నివారణకు చర్యలు చేపట్టాం

మొదటిపేజీ తరువాయి

గతంలో సంభవించిన తుఫాన్ల సందర్భంగా ఎదుర్కొన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పతిష్టమైన ముందస్తు చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎటువంటి ప్రాణ, పశు, ఆస్తి నష్టం జరగకుండా అధికారులను అప్రమత్తం చేశామన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయ్ నుంచి రాష్ట్ర అధికారులతో పలుమార్లు కాన్ఫరెన్స్ లు నిర్వహించి అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఇదే అంశంపై గత నాలుగు రోజుల నుండి రాష్ట్ర ప్రజలను పలు మాధ్యమాల ద్వారా అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో నైనా తక్షణ చర్యలు చేపట్టేందుకు అన్ని జిల్లాలకు నోడల్ అధికారులుగా ఐఏఎస్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. 6 ఎన్ డి ఆర్ ఎఫ్, 13 ఎస్డీ ఆర్ఎఫ్ టీమ్లు సిద్ధంగా ఉన్నా యన్నారు. హెలికాప్టర్ లతో నావెల్ అధికారులను సిద్ధం చేయడం జరిగిందని, అన్నిచోట్ల హెలీపాడ్లను కూడా సిద్ధం చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

అవసరం అయితే బెంగళూరు, చెన్నై మరియు హైదరాబాద్ నుంచి కూడా హెలికాప్టర్ లను తీసుకొచ్చేందుకు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. తీరా ప్రాంతాల్లో 14 బోట్లను కూడా సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ తుఫాను సందర్భంగా గంటకు 100 కిలోమీటర్ల పైబడి భారీ గాలులు వీచే అవకాశం ఉన్నందున, ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని రకాల హోర్డింగ్లను తొలగించాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు. తుఫాను కు సంబంధించి సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ఎవరూ నమ్మవద్దని, అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ల టోల్ నెంబర్ కు ఫోన్ చేసి స్పష్టమైన సమాచారం తెలుసుకోవచ్చని, తక్షణ సహాయం కూడా పొందవచ్చు అని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, తక్షణ సహాయం అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అధికారుల సూచనలను పాటిస్తూ సహకరించాలని, ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆమె విజ్ఞప్తి చేశారు. స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రేపు నేను ఉంటానో ఉండనో నాకు తెలియదు

మొదటిపేజీ తరువాయి

అక్రమాలను తప్పులను ప్రశ్నిస్తూ పని చేస్తున్న అంతే తప్ప వ్యక్తిగతంగా నాకు ఎవరిపైన ఎటువంటి కోపాలు గాని ద్వేషాలు గాని లేవు. వ్యక్తిగతంగా నేనెవరికీ శత్రువుని కాదు. కావాలనే నా ఎదుగుదలను ఓర్వలేక నన్ను మానసికంగా నా పైన సోషల్ మీడియాలో పోస్టింగ్లు వీడియోలు పెడుతూ మానసికంగా ఒత్తిడి తెస్తూ ఈ కేసును వదిలేయాలి. ప్రెస్ మీట్స్ పెట్టొద్దు అంటూ నా పైన ఒత్తిడి తెస్తూ నన్ను టార్గెట్ చేస్తున్నారు అని కన్నీరు పెట్టుకున్నారు. దేవదేవుడు వెంకటేశ్వర స్వామి పైన నాకు ఉన్నటువంటి భక్తి, అంకితభావం తోనే అక్కడ జరుగుతున్నటువంటి అన్యాయాలు అక్రమాలు పైన పోరాడాలని కోట్ల మందిలో నాకు ఆ దేవదేవుడు అవకాశం ఇచ్చాడు అందువలనే అన్యాయాలు పైన పోరాటం చేస్తున్నాను తప్ప నాకు ఎటువంటి వ్యక్తిగతంగా ఎవరిపైన కక్షలు లేవు. నేను నమ్మే ఆ వెంకటేశ్వర స్వామి సాక్షిగా కోరుకుంటున్నా ఆ స్వామి వారి అనుగ్రహంతో ఈ కేసులో ఎవరెవరు దోషులు ఉన్నారో వాళ్లందరినీ దోషులుగా నిలబెట్టాలని పెద్ద వాళ్ళందరూ ఈ సంఘటన పైన సుదీర్ఘంగా విచారణ చేపట్టి వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో దోషులను దోషుగా నిలబెట్టాలని తప్పు చేసిన వారిని తప్పకుండా దేవుడు శిక్షిస్తాడని కోరుకుంటు న్నాన"ని భాను ప్రకాష్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# అప్రమత్తతే నష్ట నివారణలో కీలకం

మొదటిపేజీ తరువాయి

ప్రమాదకరంగా ఉన్న కాజ్ వేలు వద్ద రెవిన్యూ, పోలీస్ ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగు నీరు ఎక్కడా కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం కలిగితే తాగు నీటిని పంపింగ్ చేయుటకు జనరే టర్లు సిద్ధం చేయాలని సూచించారు. తాగు నీటి అంతరాయం ఉండరాదని చెప్పారు. విద్యుత్ స్తంభాలు కూలిపో యిన వెంటనే పునరుద్ధరణ చేయుటకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కాలు వల్లో పూడికలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం, పశువుల ప్రాణ నష్టం జరగరాదని చెప్పారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించుటకు వాహనాలు సిద్ధంగా ఉండాలని, వాటికి ఇంధనం అవసరమైతే బ్యాంకులను అనుసంధానం చేయాలని తెలిపారు. వృద్ధులు, పిల్లలకు ఉంటారని వారికి పాలు, బిస్కెట్లు వంటివి సిద్ధంగా ఉంచాలని చెప్పారు. మొబైల్ టవర్లు నిరంతరం పనిచేయాలని, మొబైల్ ఆపరే టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మొబైల్ ఫోన్ లలో అందుబాటులో ఉండాలని అన్నారు. రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని పొలంలో ఉన్న పంటలు ఎటువంటి నష్టానికి గురి కాకుండా చూడాలని అధికారులను ఆదేశిం చారు. జిల్లా ల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మొంథా తుఫా ను ప్రభావం గత తుఫాన్లు కంటే ఎక్కువుగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో అధికారు లు రానున్న నాలుగు రోజులు సహాయక సన్నద్ధత చర్యలపై పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. పునరా వాస కేంద్రాలను గుర్తిం చి సిద్ధంగా ఉంచామ న్నారు. జిల్లా కలెక్టర్ కార్యాల యంతో సహా డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎటువంటి పరిస్థితులను అయినా ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ మురుగు నీరు కాలువలు పూడిక లు తీయటం జరిగిందని చెప్పారు. పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచా లకులు కె.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ మం దులు, దానా



సిద్ధంగా ఉందని, రైతులకు అవగా హన కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లా అధికారులు శాఖల వారీగా చేపడుతున్న చర్యలను వివరిం చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగురుధాం ధర్మక్షేత్రంలో తమిళ అనువాద గ్రంధం ఆవిష్కరణ



ప్రజాభూమిప్రతినిధి, జగ్గయ్యపేట
జగ్గయ్యపేట మండలంలోని బలు సుపాడు గురుదమ్ ధర్మ క్షేత్రంలో తమిళ అనువా దంతో ముద్రితమైన పుస్తకాన్ని ఆవిష్క రించారు. శ్రీగురుదమ ధర్మ క్షేత్రం వ్యవస్థాపకులు శివశ్రీ గెంటేల వెంకటరమణ గురుదే వులు రచించిన శ్రీ రమణీయం గ్రంధానికి తమిళ వాదంతో ముద్రితమైన పుస్తకాన్ని ఆదివా రం ఘనంగా ఆవిష్కరించారు. శ్రీ గురుధాం లో జరిగిన కార్యక్రమంలో తమిళ అనువాదకులు పీఎస్ గోపాలకృష్ణ కృష్ణవేణి దంపతులను ఘనంగా సత్కరించారు.



ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆధ్యా త్మిక విషయా లను అత్యంత సరళంగా జీవితం లోని ఉదాహరణ లతో అన్వయిస్తూ రచించిన శ్రీ రమణీయం అనువదించే అవకాశం రావడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించింద న్నారు. బహుభా షా కోవిదు లైన గోపాలకృష్ణ ప్రతిభను పూర్వ చరిత్రను వెంకటరమణ కొనియాడుతూ సాహిత్యం ద్వారా వారు చేస్తు న్న సేవను అభినందించారు. కొలిచెర్ల సాయిబాబా సౌజన్య దంపతుల ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎంసీఎల్ కర్మగారానికి చెందిన పలు తమిళ కుటుంబాలు పాల్గొని ఆవిష్కరించిన పుస్తకాలను అందుకు న్నారు. హైదరాబాదు విజయవాడ నుండి పెద్ద సంఖ్యలో ఆధ్యాత్మిక సాహిత్య ప్రియులు కార్య క్రమ ములో పాల్గొన్నారు. శ్రీ గురుదాంలో సద్గు రు శ్రీ శివానందమూర్తి భగవానులకు విశేష పూజలు పల్లకి సేవ కార్యక్రమాలు ఘనంగా జరి గాయి.

# మహా నగరాల తరహాలో "అనంత"కు ఆస్పత్రులొస్తున్నాయి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తో పాటు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనా రాయణ, ఇతర ఎమ్మెల్యేలతో కలసి ఎమ్మెల్యే దగ్గుపాటి ఆసుపత్రిలోని ల్యాబ్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లా కేంద్రం అన్ని రకాల వైద్యం అందే విధంగా ఆసుపత్రులు ఉండాల న్నారు. ఇందుకు ప్రభుత్వ సహకారం కూడా ఉంటుం దన్నారు. అయితే ప్రైవేటు ఆసుపత్రుల వారు డబ్బే ప్రామాణికం కాకుండా, రోగుల ఆర్థిక పరిస్థితిని కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచిం చారు. కరవు జిల్లా అనంతపురంలో చాలా మంది పేదలు ఉంటారని, వారికి అత్యవసర పరిస్థితుల్లో డబ్బుతో సంబంధం లేకుండా వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఏ జబ్బు వచ్చినా మహానగరాలకు వెళ్లే వారని.. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా జిల్లా కేంద్రంలో అన్ని రకాల ఆసుపత్రులు వస్తున్నాయన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రైవేటు ఆసుపత్రుల సేవలు కూడా అవసరం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభిప్రాయపడ్డారు.అలాగే, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సిమ్స్ లాంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు అనంతపురంలో అందుబాటు లోకి రావడం శుభ పరిణామం అన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో ఆధునిక శస్త్ర చికిత్స పరికరాలతో సౌకర్యవంతంగా నిర్మించిన సాయినాథ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ ఆసుపత్రి ద్వారా అనంతపురం, పరిసర ప్రాంత ప్రజలకు విశిష్ట వైద్య సేవలు అందుతాయని నమ్ముతున్నాను. అలాగే మంచి వైద్య సేవలను ప్రజలకు అందించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలు అందించాలని కోరారు.



ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణ 3

సోమవారం , 27 అక్టోబర్, 2025

# మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## - పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



అయినవిల్లి , ప్రజా భూమి ప్రతినిధి

మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగంతో పాటు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సూచించారు. ఈ మేరకు ఆయన పి.గన్నవరం నియోజకవర్గంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో అల్పపీడనం (తుఫాన్) కారణంగా రాబోయే 72 గంటలు (3 రోజులు) అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. ఆస్తి, ప్రాణ, పశు ,పంట నష్టం జరగకుండా అధికార యంత్రాంగం అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో మండల, గ్రామ స్థాయి అధికార యంత్రాంగం అంతా పనిచేసే ప్రదేశాల్లోనే ఉండేలా చూడాలని ఉన్నతాధికారులను కోరారు. హెడ్ క్వార్టర్స్ వదలి వెళ్ళ రాదని అన్నారు. కార్తీకమాసం సందర్భంగా సముద్ర తీర ప్రాంతాలకు విహార యాత్రలకు వెళ్ళేవారు వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సిద్ధంగా ఉందని తెలిపారు

# నిరుపేదలను ఆదుకోవడమే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యం

## మానవతా ఆధ్వర్యంలో డయాలసిస్ పేషెంట్ కు 7400 రూపాయల ఆర్థిక సాయం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నెల వారి సమావేశము లో భాగంగా ఆదివారం మానవత డైరెక్టర్ ఎన్ ఎస్ శంభు రెడ్డి అధ్యక్షతన గీతా మందిరం లో సమావేశం నిర్వహించి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేపట్టి నటువంటి కార్యక్రమా లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి రామిరెడ్డి రిటైర్డ్ తహశీ ల్దారు హాజరై ఆయన ప్రసంగిస్తూ సమాజంలో మానవత్వ విలువలు నానాటికి క్షీణిస్తున్నాయి అన్నారు.వీటిని పునరుద్ధరించటానికి మానవత సంస్థ కృషి చేయవలసినదిగా సూచించారు . అనంతరంమానవత చైర్మన్ డివి కొండారెడ్డి మాట్లా డుతూ సభ్యత్వ నమోదును పెంచవలసి నదిగా కోరారు. పులివెందుల చెందిన కే చిన్నయ్య కాలు విరిగి సర్జరీ చేయించు కొని ప్రస్తుతము దయాలిసి స్ ట్రీట్మెంట్ తీసుకుంటున్న విషయమును వారి కుమార్తె మహేశ్వరిమానవత సంస్థ దృష్టికి తేవడం తో వారికి సంస్థ తరుపున 7400 రూపాయలు ఆర్థిక సహాయము అందజేయడం జరిగిందన్నారు. సమావేశానికి హాజరైన సభ్యులకు అల్పాహారం ఏర్పాటుచేసిన మానవతాసంస్థ చైర్మన్ దేవిరెడ్డి కొండారెడ్డి సంస్థ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# నేడు జగ్గయ్యపేటలో వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ




ప్రజాభూమి,జగ్గయ్యపేట

ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గౌరవ గవర్నర్ కి ఇవ్వదలచిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం జగ్గయ్యపేటలో నిర్వహించనున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ వైయస్సార్ సిపి సోషల్ మీడియా విభాగం ద్వారా జగ్గయ్యపేట బస్టాండ్ వద్ద కోటి సంతకాల కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డా అంజిరెడ్డి మరియు ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ సీపీ సోషల్ మీడియా అధ్యక్షులు పగిడిపాటి చైతన్య రెడ్డి పాల్గొంటార ని తెలిపారు. కావున రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల,గ్రామ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా సైనికులు,మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు తప్పక పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జగ్గయ్యపేట నియోజకవర్గం వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షులు వీరమాచనేని నవీన్ కోరారు.

# 27, 28 తేదీలలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు

## డీఈఓ ఎం. వెంకటలక్ష్మమ్మ

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఏలూరు జిల్లాలోని అన్ని మేనేజ్మెంట్ పాఠశాలలకు ఈనెల 27, 28 వతేదీలు సోమవారం, మంగళవారాలలో సెలవు దినాలుగా ప్రకటించడం జరిగిందని జిల్లా విద్యా శాఖాధికారి ఎం. వెంకటలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ మేనేజ్మెంట్ వారితో సహ ఎవరైనా పైన తెలిపిన రెండు రోజులలో స్టడీ క్లాసులు, అదనపు క్లాసులు నిర్వహించిన ఎడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఈఓ వెంకటలక్ష్మమ్మ హెచ్చరించారు.

# కాపు నాయకులు జగన్మోహన్ రెడ్డి తొత్తులు లాగా మాట్లాడకండి?



ప్రజాభూమి ప్రతినిధి చింతలపూడి

జెట్టి గురునాథం జగన్మోహన్ రెడ్డి తొత్తుల కాదు కాపు నాయకుడిలా మాట్లాడండి. జనసేన పార్టీ చింతలపూడి మండల అధ్యక్షులు చీదరాలమధుబాబు అన్నారు ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న వైస్సార్సీపీ కాపు నాయకులు రాబోయే రోజుల్లో కాపు ద్రోహులుగా మిగిలిపోతారు .కాపుల్ని రాజకీయంగా వాడుకోవడం మానేసి కాపుల అభివృద్ధికి కృషి చేయండి. జనసేన పార్టీని గాని పవన్ కళ్యాణ్ ని కాని విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతాం.... మీ చింతలపూడి జనసేన నాయకుడు చీదరాల. మధుబాబు తీవ్రంగా విమర్శించారు.

# మొంథా తుఫాన్ కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా పటిష్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

ఏలూరు ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి



మొంథా తుఫాన్ కారణంగా ఏలూరు జిల్లాలో ఎలాంటి ఆస్థి, ప్రాణ నష్టాలు కలగకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లను ఆదేశించారు. మొంథా తుఫాన్ పరిస్థితిపై జిల్లాలో పరిస్థితిని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలను ఆదివారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లను మంత్రి పార్థసారధి టెలిఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన మొంథా తుఫాన్ తీరం దాటే అవకాశం ఉన్నందున, రాబోయే 3 రోజులపాటు జిల్లాలోని పలు ప్రాంతాలలో తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలలోని వయో వృద్ధులు, గర్భిణీలు, విభిన్న ప్రతిభావంతులు, చిన్నపిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తీవ్రమైన గాలులు, భారీ వర్షాలకు హోర్డింగ్లు, స్థంబాలు వంటివి నెలకొరిగే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.

త్రాగునీరు, పారిశుధ్యం,విద్యుత్ సమస్యలు గుర్తించి తక్షణమే పరిష్కరించాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో సహాయ చర్యలు కేంద్రాలు పక్కాగా ఏర్పాటు చేయాలని, జిల్లా, మండల అధికారులు సమన్వాయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ,రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మెడికల్,అగ్రికల్చర్, ఇరిగేషన్,పంచాయతీరాజ్, ఆర్%డ%బి, అధికారులందరూ అప్రమత్తతో ఉండి సమన్వయంతో పని చేసి నివారణ చర్యలు నిర్వహించాలన్నారు.భారీ వర్షాల కారణంగా వాగులు, కల్వర్టులు, కాజ్ వే ల వద్ద వరద నీటి ఉధృతి కారణంగా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా, మండల స్థాయిలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేసి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ తగు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, , త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గంలో ఉద్యాన పనాలు, ఆహారాలు,కూరగాయలు, వరి,తదితర పంట నష్టము కలుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఎంత మేర నష్టం వాటిల్లిందో పూర్తి వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. వర్షాల కారణంగా చెట్లు కూలి రవాణా సౌకర్యాలకు అంతరాయం కలగకుండా తక్షణమే చెట్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొంటానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. తుఫాన్ తీరం దాటే సమయంలో తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆ సమయంలో ప్రజలను సాధ్యమైనంత మేర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, బయట ప్రదేశాలలో, చెట్లు కింద నిలబడ వద్దని, నదులు, చెరువులవద్ద ఉండవద్దని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనుక్షణం ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి పార్థసారధి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా తుఫాన్ పరిస్థితిని ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థ పై విద్యార్థినిలకు అవగాహన- సీఐ.టి.నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

పోలీస్ వ్యవస్థపై విద్యార్థినిలకు అవగాహన కల్పించినట్లు సీఐ.టి.నరసింహులు అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు వివిధ అంశాలను వివరించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహులు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే పోలీస్ వ్యవస్థపై అవగాహన ఏర్పరచుకోవడం అవసరమన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలు, వివిధ విభాగాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్ వ్యవస్థలో వివిధ స్థాయిల్లో ఉండే అధికారులు, సిబ్బంది విధులు, చట్టాలు, వీటి అమలు, ప్రజా రక్షణ, శాంతి భద్రతలు, మహిళల భద్రతపై శక్తి యాప్ తదితర అంశాలను విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్ నాయక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసిస్తూ అక్టోబర్ 28న చేయబోయే ర్యాలీ నవంబర్ 4 వ తేదీకి వాయిదా

## ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ అక్టోబర్ 28వ తేదీన (మంగళవారం) అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో వైఎస్సార్సీపీ తలపెట్టిన ర్యాలీ నవంబర్ 4 వ తేదీకి వాయిదా వేసినట్లు మొంథా తుపాను నేపథ్యంలో తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ నాయకు లు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ లు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ అక్టోబర్ 28వ తేదీన (మంగళవారం) అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో వైఎస్సార్సీపీ తలపెట్టిన ర్యాలీలను మొంథా తుపాను కారణంగా నవంబర్ 4 వ తేదీకి వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం బాధాకరం

## పార్నపల్లెలో కోటి సంతకాల సేకరణ



ప్రజాభూమి పులివెందుల (లింగాల)

లింగాల మండలం పార్నపల్లెలో వైస్సార్సీపీ మండల కన్వీనర్ బాబురెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.పార్నపల్లె గ్రామానికి చెందిన వైకాపా నాయకులు రాఘవయ్య, సర్పంచ్ బోనాల సుబ్బయ్య, వెంకటపతి, ఆశోక్ , జయకుమార్, బహదూర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి హయాంలో ప్రజా ప్రయోజనార్థం తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందించాలని ఆశయంతో ప్రారంభించడమే కాకుండా 5 కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితీసుకు వచ్చారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకి స్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సంఘము ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతు న్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రైతు సంఘం అధ్యక్షుడు సాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు వివేక్, బీసీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు చప్పిడి నాగేంద్ర రెడ్డి, పెద్దకుడాల కృష్ణారెడ్డి, అనిల్, చంద్రశేఖర్ రెడ్డి, మండల ఐటీ వింగ్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణం శాఖ సూచనలు పాటించి ప్రజలంతా అపరమత్తం గా ఉండండి..

## కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండ బాబు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను కాకినాడ పరిసరాల్లో తీరాన్ని తాకే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని, సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగి ఒడ్డుకు చేరుకోవాలని, దూరపు ప్రయాణాలు ఉన్నవారు వాయిదా వేసుకుని ఇళ్ల వద్దే సురక్షితంగా ఉండాలని సూచించారు. ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా సరే ఎదుర్కొనేందుకు యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల సంతకాల సునామీ!



ప్రజా భూమి తొండూరు :

తొండూరు మండలం గంగాదేవిపల్లిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.వైస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,కడప పార్లమెంట్ సభ్యులు వై ఎస్ అవినాష్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పార్టీ కార్యకర్తలు ఆదివారం రెండవ రోజు గ్రామంలో విస్తృతంగా సంతకాలు సేకరించారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడాలని తమ సంకల్పాన్ని వ్యక్తం చేశారు.పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ "గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య హక్కును దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించింది. ఇవి ప్రజలకు వైద్యసేవలను చేరువ చేసిన మైలురాయిగా నిలిచాయి. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించడానికి ప్రయత్నించడం ప్రజల ఆశయాలకు వ్యతిరేకం, ప్రజా ద్రోహం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా స్పందనతో ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా వేగం అందుకుంటోందని, ప్రభుత్వ వైద్య విద్యను కాపాడే దిశగా పెద్ద ప్రజా సంకల్పంగా మారుతోందని వారు తెలిపారు."ప్రభుత్వ వైద్య విద్యను కాపాడటం అంటే ప్రజల ఆరోగ్య హక్కును కాపాడటమే. ప్రజా సేవే పరమధర్మం" అనే భావనతో ప్రజలు ఐక్యమై ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.

# ప్రజల విజ్ఞప్తి మేరకు చెరువు మరమ్మత్తులను వెంటనే చేపించిన బద్వేల్ తెలుగుదేశం ఇంచార్జ్ రితీష్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం సంచర్ల పంచాయతీ నాగలకుంట చెరువు చిన్నపాటి డామేజ్ ని అక్కడ ఉన్న ప్రజలు బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి తర్వాత వెంటనే స్పందించిన రితీష్ రెడ్డి అత్యవసరంగా రేపటి తుఫాను దృష్టిలో పెట్టుకొని అధికారులకు పనులు త్వరగా పూర్తి చేయమని ఆదేశించిన వెంటనే చెరువుకు ఉన్న లీకేజీను పూడ్చడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు రితీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# 22 ఏ భూముల అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలి...

## ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలకు సంబంధిత వీఆర్ఓలను బాధ్యులు...

## తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష.



ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

జిల్లాలో 22 ఏ భూములపై అందిన అభ్యంతరాలను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో ప్రభుత్వ భూముల పరిరక్షణ, 22 ఏ భూములపై అందిన అభ్యంతరాల పరిష్కారం, తదితర అంశాలపై రెవిన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, జిల్లాలో22 ఏ భూములపై 201అభ్యంతరాలు అందాయని, వాటిలో పెండింగ్ లో ఉన్న 125 దరఖాస్తులను నవంబర్ నెలాఖరులోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను పరిశీలించి అందుకు తగిన కారణాలను తెలియజేస్తూ తిప్పి పంపాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులపై ఉందన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే అడ్డుకోకుండా నిర్లిప్తత ప్రదర్శించే అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.భూ సమస్యలకు సంబంధించి అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు.జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓ లు అచ్యుత్ అంబరీష్,రమణ, సర్వే శాఖ ఏ డి అన్సారీ, ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఏ.భానుప్రతాప్, డిఎంహెచ్ఓ డా.పి.జె. అమృతం,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణంలోని అతి పురాతనమైన బలిజకోట శివాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు రైతులు అందరూ సుభిక్షంగా ఉండాలని శివాలయంలో రుద్ర హోమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని బలిజ కోట శివాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధికి నోచుకోక ఉండడంతో గ్రామ ప్రజల మరియు దాతల సహకారంతో ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టడం అయిందన్నారు. ఆలయంలో ధ్వజస్తంభం నవగ్రహాల మండపం బండ పరుపు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దాతలు సహృదయంతో ఇంకా ముందుకొచ్చి ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

**సోమవారం , 27 అక్టోబర్, 2025**


## జీలుగుమిల్లి మండలం సిరి వారి గూడెం భూ సమస్యపై ఇన్ఛార్జి ఎమ్మార్వో అత్యుత్సాహం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



హైకోర్టులో పెండింగ్ ఉన్న భూములు కూడా ఆర్డర్లు ఇవ్వడానికి సిపిఎం జీలుగుమిల్లి నాయకత్వం తప్పు పట్టింది. సిపిఎం జీలుగుమిల్లి మండల కమిటీ సమావేశం సిరి బత్తుల సీతారామయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ ప్రకటనలో తెలిపారు. జీలుగుమిల్లి మండలంలో ఎమ్మార్వో ఇన్ఛార్జి పోస్టులో ఉన్న డిప్యూటీ తాసిల్దార్ భూ సమస్యలపై తప్పుడు ప్రొటెక్షన్ ఆటలు ఇస్తున్నారని భూ సమస్య ఉన్న చోటను ఇరుపాక్షాలను కూర్చోబెట్టి మాట్లాడాల్సింది పోయి భూస్వాములు పక్షాన తాయిలాలు తీసుకొని ఆర్డర్ ఇచ్చే రైట్ లేని డిప్యూటీ తాసిల్దార్ ఇన్చార్జ్ ఎమ్మార్వో ప్రొటెక్షన్ ఆర్డర్లో భూస్వాములకు ఇవ్వటాన్ని తప్పుపట్టారు. ఏజెన్సీ లో ఉన్న భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం మానేసి ఒకవైపు కొమ్ముకాసే విధంగా రెవెన్యూ యంత్రాంగం వ్యవహరించడం తగదన్నారు. జిల్లా అధికారులు జీలుగుమిల్లి ఎమ్మార్వో ఆఫీస్ లో జరుగుతున్న అక్రమ ప్రొటెక్షన్ ఆర్డర్లపై దృష్టి కేంద్రీకరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే సిరి వారి గూడెం భూ సమస్య హైకోర్టులో పెండింగ్లో ఉందని హైకోర్టులో పెండింగ్లో ఉన్న కేసులకు సైతం తప్పుడు ప్రొటెక్షన్ లాడర్లు ఇవ్వడం సరికాదన్నారు. ఈ విషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చిట్టి బొమ్మల కొండలరావు, తెల్లం శంకరుడు కారం నాగదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## యూకే ఎస్ సి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంకు స్పందన బేష్ ప్రారంభించిన గవర్నర్ రామ్మోహన్ రావు

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక లైన్స్ కమ్యూనిటీ హాల్లో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అద్భుత స్పందన లభించింది. శిబిరాన్ని ముందుగా యూకేఎస్సీ గవర్నర్ పెనుమాక రామ్మోహన్ రావు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం అను ఒమేగా అను హాస్పిటల్స్ విజయవాడ వారిచే నిర్వహించబడింది,., కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్ విభాగాల్లో డాక్టర్లు పాల్గొని వైద్య సేవలు అందించారు. అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.షుగర్ బీపీ టెస్టతో పాటు ఈసీజీ,ఎక్కు పరీక్షలు కూడా ఉచితంగా చేసి, ఉచితంగా మందులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ కాపు ఇంటర్నేషనల్ సర్వీస్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ ముచర్ల డాక్టర్ సంజయ్,కానూరు ప్రభాకర్రావు,గుండుమోగుల వీరాస్వామి, కొండ్రెడ్డి సూరిబాబు, పోకల రాము, తదితరులు పాల్గొని సేవలందించారు.

## 43 మందికి 21 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి రామానాయుడు



ప్రజా భూమి ప్రతి నిధి, పాలకొల్లు

పాలకొల్లు నియోజకవర్గం లో పేద,మధ్యతరగతి వర్గాలకు చెందిన 43 మందికి వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 21 లక్షల చెక్కులను కూటమి నాయకులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు అందజేశారు.పాలకొల్లులో ఆయన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవత్వంతో పేద వర్గాల వైద్య ఖర్చులను భరించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించి పెద్ద ఎత్తున సాయం అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మేలు పొందిన ప్రతి ఒక్కరు మరో 10 మందికి మంచిని చెప్పాలని కోరారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూపాయి కూడా సాయం అందలేదన్నారు. ఒక్క పాలకొల్లు నియోజకవర్గంలోనే 16 నెలల కూటమి ప్రభుత్వంలో పది కోట్లు వరకు సాయం అందించినట్లు మంత్రి రామానాయుడు చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని అటువంటి మంచి కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు శ్రీకారం.

ప్రజాభూమి చింతలపూడి ప్రతినిధి



చింతలపూడి మండలం,దేశవరం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సర్పంచ్ భూపతి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మరియు కైకలూరు మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాధ రావు , వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి , జడ్పీటీసీ నీరజ సుధాకర్ , ఎంపీపీ రాంబాబు , లింగపాలెం మండల అధ్యక్షులు శాంతారాం , సర్పంచ్ భూపతి పాల్గొన్నారు.పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో, అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వైయస్ జగన్మోహన్రెడ్డి ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోంది.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుతో, ప్రజల ఆరోగ్యం%–%విద్యను కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి హిందువు ఒక గోవును పోషించుకోవాలి!గోవుల వధను అరికట్టాలి! బిజెపి మండల ప్రధాన కార్యదర్శి- లక్ష్మణ్

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ప్రతి హిందువు ఒక పశువును పోషించుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మణ్ అన్నారు.రోగాలు వస్తే పథ్యం గా ఆవుపాలు వాడమని ఇంగ్లీషు వైద్యులు సైతం చెబుతారు.అప్పుడు ఆవుపాలు తప్పకుండా కావాలి.కార్తిక మాసం, మాఘమాసం వంటి సందర్భాలలో ఆవుపాలు కావాలి.భోగిపిడకలు,మాఘమాసం, హోమాలకు, శవదహనాలకు,ఆయుర్వేదం మందులకూ కూడా స్వదేశీ గోమయపు వస్తువులు కావాలి. ఎవరైనా చనిపోతే గోమూల్యాలు కావాలి. గృహప్రవేశం చేయాలంటే గోవులు కావాలి, దానం చేయాలంటే గోవులు కావాలి...ఇలా జీవితమంతా గోవులతో పని ఉంది, కానీ ఆ గోవులను ఇంటి లో పోషించే మనస్సు లేదు లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవి ఎక్కడెక్కడో తిరిగి తిని మీ అవసరాలకు మాత్రం ప్రత్యక్షమై తరువాత మళ్ళీ మాయమై పోవాలి.... ఇదీ హిందువుల నీచ నైజం.,కానీ అవసరం లేకపోయినా హింసించి చంపుకుని తినాలనుకు అనేవారు అనేకమంది ఉన్నారు.లక్షల రూపాయల వ్యయంతో విదేశీ విద్యా,వైద్యం,వాహనాలు కొనే హిందువులు ఒక్క గోమాతను కూడా ఇంటి లో ఉంచుకోవటం లేదు... హిందువుల సంఖ్య 100 కోట్లు, గోవుల సంఖ్య 20 కోట్లు,అయినా రోజుకు కొన్ని లక్షల గోమాతలు ఇదే పుణ్యభరతావనిలో హింసాత్మకంగా వధించబడుతున్నాయి. ఇటువంటి నీచమైన హిందువుల ను గోమాతలు శపించలేవనే భ్రమ లో హిందువులు సౌఖ్య,సౌకర్య బానిసలు గా బతికేస్తున్నారు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మనస్సు లేని చోట మార్గం ఉండదు, మనస్సు ఉంటే మార్గాలనేకం. ఇప్పటికైనా ఓ హిందూ కళ్ళు తెరిచి ఒక్క ఆవుని నీ ఇంటి కి తెచ్చుకొని కార్తిక మాసంలో పుణ్యం సంపాదించుకో...లేకపోతే నీ భావితరాలను ఊహించుకోవద్దు.వందే గోమాతరమ్ అని నినాదాలు అయినా సరి చేయి హిందువా, అదైనా కొద్దిలో గొప్ప పుణ్యం ఫలం వస్తుంది.

## పేదవాడి సంక్షేమానికి స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు చూపిన సేవాస్ఫూర్తి చరిత్రలో చిరస్మరణీయం

**బళ్లారిలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**బళ్ళారిలో సైతం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై వెల్లువెత్తిన అభిమానం.**

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా




నిత్యం ప్రజలకోసం శ్రమించే ప్రజానాయకుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ విప్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై కర్ణాటక రాష్ట్రం బళ్ళారి లో సైతం ఆదివారం ఉదయం స్థానిక నాయకులు, ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఒక ప్రయివేట్ కార్యక్రమంలో పాల్గొనటానికి బళ్ళారి చేరుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని స్థానిక బళ్లారి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ జె ఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలను అందించారు.. ఈ సందర్భంగా స్థానిక ట్రామా కేర్ హాస్పిటల్ వద్ద 236 రోజులుగా నిరవధికంగా ఎన్టీఆర్ అన్న ప్రసాద సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో బుడా చైర్మన్ శ్రీ జె ఎస్ అంజనేయులు తో కలిసి పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నప్రసాదాలను స్వయంగా వడ్డించారు.. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక సేవను, పేదల సంక్షేమానికి స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, రాష్ట్రంలో పేదవాడి సంక్షేమం ప్రారంభమైంది అన్న నందమూరి తారకరామారావు సంకల్పంతోనే అని, వారి ఆశయాలు కనుగుణంగా ఈనాడు తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అని, ఎన్టీఆర్ అన్న ప్రసాద సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం పేదలకు అన్నప్రసాదాలను అందించడం ఎంతో అభినందనీయమని, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

## పెండింగ్లో ఉన్న జాతీయ రహదారుల ప్రాజెక్ట్ పనుల పై కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ సమీక్ష

**జాతీయ రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆదేశం**

**(ఎన్. హెచ్ 165 ) దిగమర్రు- ఆకివీడు నిర్మాణానికి కేంద్రానికి డిపిఆర్ పంపిన అధికారులు..**

ప్రజాభూమి ప్రతినిధి: ఆకివీడు



రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న జాతీయ రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ నేషనల్ హైవే (ఎన్. హెచ్) అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారి (ఆర్. ఓ) శ్రీ జి.ఎం. హరికృష్ణ, ఉన్నతాధికారులతో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ విజయవాడ లో ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రంలోని పెండింగ్లో ఉన్న జాతీయ రహదారుల నిర్మాణ పనుల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. వివిధ దశల్లో ఉన్న ఎన్.హెచ్. ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకుని వాటి పనులను వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన కీలకమైన ఎన్. హెచ్–165 ఫేజ్ – 2, నర్సాపురం బైపాస్ రోడ్డు పనుల పురోగతిపై కేంద్ర మంత్రి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఎన్. హెచ్ 165 దిగమర్రు– ఆకివీడు వయా భీమవరం బైపాస్ ప్రాజెక్ట్ యొక్క విస్తృత ప్రాజెక్ట్ నివేదిక (డి. పి. ఆర్) ఖరారై, ఫైల్ను ఢిల్లీకి పంపించినట్లు అధికారులు తెలిపారు. ఫైనాన్స్ క్లియరెన్స్ వచ్చిన వెంటనే టెండర్లు పిలుస్తామని ఎన్.హెచ్. అధికారులు కేంద్ర మంత్రికి తెలియజేశారు. ఎన్. హెచ్–165 ఫేజ్–2 ప్రాజెక్టు ప్రాంతంలో ఎక్కువ భాగం నల్ల రేగడి మట్టి ఉన్నందున, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేందుకు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ప్రాజెక్టును నిర్మాణం చేపట్టాలని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. ఈ జాతీయ రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత దాని నిర్వహణ ఆపరేషన్ను కూడా దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్. ఏ. ఎం) లో అమలు చేయాలని ప్రతిపాదించినట్లు అధికారులు వివరించారు.తాడేపల్లిగూడెం – భీమవరం మధ్య రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని ఈ దిశగా కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వీలైన మార్గాలను అన్వేషించాలని కేంద్ర మంత్రి అధికారులను ఆదేశించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జాతీయ రహదారుల విభాగం అధికారులు, సాధ్యమయ్యే మార్గాలను అన్వేషిస్తామని హామీ ఇచ్చారు.సాగరమాల ప్రాజెక్ట్ కింద జాతీయ రహదారుల శాఖ చేపట్టిన మూడు ఎన్.హెచ్. ప్రాజెక్టుల అంశాలపై కూడా ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించారు.

## తుఫాన్ ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి జిల్లా పంచాయతీ అధికారి అనురాధ

ప్రజాభూమి పెదపాడు ప్రతినిధి



"మంథా" తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఎదురయ్యే విపత్తును సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయం తో బాధ్యతలు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి, పెదపాడు మండల ప్రత్యేక అధికారి అనురాధ అన్నారు.పెదపాడు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల గ్రామ స్థాయి అధికారులు తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాను వలన ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ఉండేందుకు ముందస్తు తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించి, ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. లోతట్టు ప్రాంతాలు, పాత భవనాలు లో నివసించే ప్రజలను గుర్తించి, వారిని సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలకు తరలించడానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండల తాసిల్దార్ ఏ .కృష్ణ జ్యోతి మాట్లాడుతూ అత్యవసర వసతులు పాఠశాలలు, ఫంక్షన్ హాళ్లు వంటి సురక్షిత ప్రదేశాలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేసి, అక్కడ తగినన్ని త్రాగునీరు, ఆహారం మరియు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు.ఎస్ఐ కట్ట శారద సతీష్ కుమార్ మాట్లాడుతూ, అత్యవసర సమయాల్లో ప్రజలకు సహాయం అందించేందుకు పోలీస్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని, ప్రజలు డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ఇందిరాగాంధీ,డిప్యూటీ ఎంపీడీవో వసంతకుమారి,విద్యుత్ శాఖ ఏఈ శంకర్,వెటర్నరీ డాక్టర్ వాణి సంధ్య శ్రీ,, పలువురు మండల,గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతపు వాసులు తుఫాన్ పట్ల జాగ్రత్తగా ఉండాలి



**ఎమ్మెల్యే – బాలరాజు**

ప్రజా భూమి, జీలుగుమిల్లి

బంగాళాఖాతంలో ఏర్పడిన "మొంథా" తుఫాన్ ఈ నెల 27, 28, 29 తేదీల్లో తీరం దాటే అవకాశం ఉన్నందున, వాతావరణ శాఖల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కోరారు రైతులు, కూలీలు, వ్యాపారస్తులు సాధారణ ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాగులు, కాలువలు పొంగి పొర్లే సమయంలో వాటిని దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు.తుఫాన్ ప్రభావం సమయంలో ఎవరూ ప్రమాదంలో పడకుండా ఉండేలా స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలరాజు సూచించారు. ప్రజల భద్రతే ప్రాధాన్యమని పేర్కొన్నారు.

## పోలవరం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఉంగుటూరు ఎమ్మెల్యే



ప్రజాభూమి, జీలుగుమిల్లి

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని ఆయన నివాసంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు ప్రాంతీయ అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి పలు అంశాలపై చర్చించారు.ఎమ్మెల్యే ధర్మరాజు ని చిర్రి బాలరాజు సాదరంగా ఆహ్వానించి, స్నేహపూర్వకంగా పలకరించారు. ఈ సమావేశంలో ఇరువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల మధ్య పరస్పర సహకారం కొనసాగించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి : ఆకివీడు



డాక్టర్ గొట్టుముక్కల సత్యనారాయణ రాజు సారథ్యంలో రిహాన్ ఆప్టికల్స్ ఆకివీడు వారి సౌజన్యంతో భీమవరం వారి జ్ఞానానంద ఆప్తాల్మిక్ ఇనిస్టిట్యూట్ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్. జి. శ్వేత తెలిపారు. ఆదివారం చెరుకువాడ స్థానిక ఆర్.ఎం.పి డాక్టర్ గణేష్ బిల్డింగ్ నందు ఏర్పాటుచేసిన శిబిరంలో పరీక్షలు చేసిన అనంతరం మందులు ఉచితంగా పంపిణీ చేసామని అలాగే ఆపరేషన్ అవసరమైన వారికి తగు రాయితీతో ఆపరేషన్ ఏర్పాట్లు చేస్తామని, డాక్టర్. జి శ్వేత తెలిపారు.

## విద్యార్థి దశ నుంచి ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి

**ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ వంగ వెంకటేశ్వరరావు**




ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

విద్యార్థులు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు తమ వంతు కృషి చేయాలని సత్రంపాడు ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వంగా వెంకటేశ్వరావు అన్నారు.ఏలూరు జిల్లా సత్రంపాడు లో గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో , ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల పరిసరాలలో సమీప ప్రాంతాల్లో ఉన్న షాపుల యజమానులకు, కొనుగోలుదారులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులచే తెలియపరిచామన్నారు. సమాజంలో ప్లాస్టిక్ చాలా ప్రమాదకరంగా మారిందని నిర్మూలించడమే తక్షణ కర్తవ్యం గా భావించాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా భూమిని నీటిని జీవవైవిద్యాన్ని కాపాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పర్యావరణ పరిరక్షణకు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు తమ వంతు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు ప్రతిరోజు ప్లాస్టిక్ నిరోధానికి తగిన కృషి చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు."స్వచ్ఛభారత్ ప్లాస్టిక్ రహిత భారత్" అని నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, కళాశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ

**పూలమాలలు వేసిన ఉంగటూరు శాసనసభ్యులు పచ్చమట్ల ధర్మరాజు**

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం



బైపాస్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహం ఎదురుగా స్వతంత్ర సమరయోధుడు విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని అప్ ల్యాండ్ క్షత్రియ సేవా సమితి వారి ఏర్పాటు చేయడమైనది ఈ విగ్రహాన్ని ఉంగటూరు శాసనసభ్యులు పచ్చమట్ల ధర్మరాజు చే ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు అప్ ల్యాండ్ క్షత్రియ సేవా సమితి వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అల్లూరి పోరాట పటిమను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు జంగారెడ్డిగూడెం అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అని ఆయన దేశం కోసం తన ప్రాణాలను చేయటం పెట్టిన గొప్ప విప్లవకారుడు ఆయన చేసిన కృషి వల్ల ఈరోజు దేశానికి స్వతంత్రం రావడంలో ఆయన ఎంతో చేశారని తెలిపారు

# ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

సోమవారం , 27 అక్టోబర్, 2025


## ప్రజలను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం ఉప్పలగుప్తం

ప్రజాభూమి ప్రతినిధి



తుఫాను హెచ్చరికల నేపథ్యంలో నియోజకవర్గం లోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటి స్తున్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం ఎస్. కొత్తపల్లి గ్రామంలో పర్యటించి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అధికారు లందరూ అందుబాటులో ఉండి తుఫానును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలు దరు నిత్యవసర వస్తువులు మరియు త్రాగునీరు నిత్యవసర వస్తువులు సిద్ధంగా ఉంచుకోవాలని ప్రజలకు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు గ్రామాల్లో అప్రమత్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు,

## పుష్పాలంకరణ వేడుకకు హాజరైన కూటమి నాయకులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ముత్యాల నరసింహాస్వామి కుమార్తె పుష్పాలంకరణ వేడుకకు ఆదివారం కూటమి నాయకులు హాజరై అరుణ అనూష లను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి రంగారెడ్డి మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, మండల టిడిపి అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, మాజీ అధ్యక్షులు ఆచంట శ్రీను, మాజీ కార్యదర్శి బురకన్నారావు, వైస్ ఎంపీపీ వడ్డానపు భాగ్యలక్ష్మి, రంపచోడవరం వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, గ్రామ నాయకులు కోట్ల వాసుదేవరావు, కోట్ల శ్రీనివాస్, ముత్యాల నరేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి బాగుల అంజన్ రావు, మహిళా అధ్యక్షులు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేసిన కోడూరి వెంకట్రావు ఆదర్శనీయుడు... కే ఎస్ జవహర్.

ప్రజాభూమి ప్రతినిధి. జగ్గంపేట.



జగ్గంపేట మండలం సీతానగరం గ్రామానికి చెందిన టిడిపి నేత జగ్గంపేట గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కోడూరి సత్యనారాయణ శివరామకృష్ణ ల తండ్రి వెంకట్రావు ఇటీవలే మరణించడంతో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్ పర్సన్ కె ఎస్ జవహర్ సీతానగరంలోని సత్యనారాయణ స్వగృహంలో వెంకట్రావు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం కోడూరి సత్యనారాయణ, శివరామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరణానంతరం నేత్రదానం చేసిన కోడూరి వెంకట్రావుని స్మరించుకుంటూ అన్ని దానాల కన్నా నేత్రదానం చాలా గొప్పదని తాను మరణిస్తూ మరొకరికి చూపుని ప్రసాదించిన వెంకట్రావు ఆదర్శనీయుడని జవహర్ ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జిల్లా వివిధ ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జగ్గంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్, తాతినేని నాగేశ్వరరావు, కుదప మురళీకృష్ణ, పిండి రెడ్డమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంటిపల్లి పాపారావు షష్టిపూర్తి వేడుకలు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆలమూరు - ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు, కాశీ విశాలక్ష్మి కుమారి దంపతుల షష్టిపూర్తి వేడుకలను వారి కుమారుడు మురళీకృష్ణ, కుమార్తె సాహిత్య , కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఆలమూరులోని వారి స్వగృహమునందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ఆరాధన, దీక్షాధారణ పండితులకి దీక్షావస్త్ర సమర్పణ, అనంతరం ఉగ్ర మృత్యు మండపారాధన, నవగ్రహారాధన షష్టిపూర్తి మహోత్సవంలో ప్రత్యేక ఆరాధన షష్టి సంవత్సర మండపారాధన, సర్వతో భద్ర మండపారాధన సూర్య నమస్కారములు, రుద్రాభిషేకము, శ్రీ రమ సత్యనారాయణ వ్రతం, హెూమ కార్యక్రమాలు, గోపూజ అనంతరం గోదాన కార్యక్రమం, శోడసమహాదానాలు, నవగ్రహాలకు సంబంధించిన దాన కార్యక్రమాలు, వేద పండిత ఆశీర్వచనం అనంతరం బంధుమిత్రులకు అన్నదాన సమర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాపారావు కాశి విశాలక్ష్మి కుమారి దంపతులను వేద పండితులు, పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు ఆశీర్వదించారు.

## జగ్గంపేటలో వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్సీ కమిషన్ చైర్మన్

ప్రజాభూమిప్రతినిధి. జగ్గంపేట.



కాకినాడ జిల్లా జగ్గంపేటమండలం జగ్గంపేట,రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్ జవహర్ జగ్గంపేటలో ఉన్న బాలికలవసతి గృహాలను ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా జగ్గంపేట శివారు బాలికల సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని పరిశీలించి వంటశాలను తనిఖీ చేశారు. స్వయంగా తానే వంట చేస్తున్నప్పుడు పరిశీలించి రుచిని చూశారు. వసతి గృహాల్లో ఉన్న లోటుపాట్లను అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, జగ్గంపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్ , తాసిల్దార్ రమేష్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ %ంవ% వల్లి , తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి చరిత్ర లో గొప్ప రికార్డ్, అభినందించిన ప్రాజెక్ట్ అధికారి

**సూపరింటెండెంట్, గైనకాలజిస్టు లు, సిబ్బంది కృషి ఫలితం**

**అల్లూరి జిల్లా లో అన్ని ఆసుపత్రులకంటే టాప్ ...**

కూనవరం ప్రజాభూమి ప్రతినిధి

చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి ఒక రికార్డు సృష్టించింది. ఆసుపత్రి చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా 100 ప్రసవాలు అక్టోబర్ నెల లో అవ్వడం తో ఈ రికార్డు సొంతం చేసుకుంది. పదేళ్ల క్రితం రాష్ట్ర విభజన జరిగాక విలీన మండలాలైన చింతూరు కూనవరం ఎటపాక, వరరామచంద్రాపురం మండలాలకు వైద్య సేవలు అందని ద్రాక్షా గానే మారింది. దీంతో ప్రజలు వైద్య సేవలకోసం నానా రకాలుగా ఇబ్బందులు పడ్డారు. ఆసుపత్రి ప్రారంభం నుండి సివిల్ ఆసుపత్రి గా ఉన్న చింతూరు ఆసుప్రత్రి 2018 నుండి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేడ్ అయ్యింది. 2022 నుండి స్పెషలిస్ట్ వైద్యులను వైద్య ఆరోగ్య శాఖ నియమించడంతో ఈ ఆసుపత్రిలో అన్నీ రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి రావడంతో విలీన మండలాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో కి వచ్చాయి. చింతూరు ఆసుపత్రి లో ఇద్దరు గైనకాలజిస్తులు, ఆర్థోపెడిక్ ఒకరు, జనరల్ ఫిజిషియన్ ఒకరు, చెవి ముక్కు, గొంతు వైద్యులు, పిల్లల వైద్యులు, అనస్థిసీయా(మత్తు డాక్టర్), ఇద్దరు జనరల్ వైద్యులను నియమించడంతో ప్రజలకు మంచి సేవలు అందే అవకాశం వచ్చింది.

**ప్రసవా ల పై ప్రత్యేక దృష్టి...**

2023లో లో డాక్టర్ ఎం. వీ. కోటిరెడ్డి సూపరింటెండెంట్ గా చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి కి రావడం తో ఆయన ప్రజలకు అన్నీ రకాల వైద్య సేవల పై ప్రత్యేక దృష్టి సారించారు. ముందుగా ప్రసవాలుపెంచడం అన్ని రకాల ఆపరేషన్ లు చింతూరు లో జరిగే విదంగా ప్రయత్నించడం తో ఆసుపత్రి లో రోజు వారి ఔట్ పేషెంట్స్, ఇన్ పేషెంట్స్ సేవలు బాగా పెరిగాయి. ముఖ్యం గా ప్రసవాలు ఎక్కువగా పెరిగేందుకు చర్యలు తీసుకున్నారు. సూపరింటెండెంట్ డా. ఎం వీ కోటిరెడ్డి,



మత్తు డాక్టర్ కావడం, గైనకాలాజిస్ట్ లు డా. ఎం వీ రమణారావు, డా శశికళ సమిష్టి తో ప్రసవా ల పెంపుకు కృషి చేసారు. దీంతో అక్టోబర్ నెల లో 100 ప్రసవాలా టార్గెట్ ను సాధించడం జరిగింది. అల్లూరి సీతారామ రాజు జిల్లా లో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల కంటే ఎక్కువ ప్రస వాలు జరిగి చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి ముందంజ లో ఉంది.

**చింతూరు ఆసుపత్రి లో 2025 జనవరి నుండి అయిన ప్రస వాలు ..**

ప్రభుత్వ ఆసుపత్రి లో ఈ ఏడాది జనవరి నుండి అక్టోబర్ నెల వరకు అయిన ప్రసవాల వివరాలు, జనవరి 64, ఫిబ్రవరి 48,మార్చి 50, ఏప్రిల్ 68, మే 48, జూన్ 54, జులై 50,ఆగష్టు 92, సెప్టెంబర్ 95, అక్టోబర్ 100 అయ్యాయి.

**ఎస్. ఎన్ సీ యూ చిన్న పిల్లల యూనిట్ లో ప్రత్యేకంగా వైద్య సేవలు**

ఆసుపత్రి లో చిన్న పిల్లల వైద్య సేవలకోసం కోసం ఏర్పాటు నావజాత శిశు కేంద్రం ( ఎస్ ఎన్ సీ యూ) లో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఏడాది లోపు ఉన్న చిన్న పిల్లలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నారు. చిన్న పిల్లల వైద్యాధికారి డా. మహేష్ ఆధ్వర్యంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. చిన్న పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాకుండా శిశు మరణాలను తగ్గించేందుకు ఈ యూనిట్ ఉపయోగ పడుతుంది. చిన్న పిల్లల వైద్య సేవల కోసం పిడియట్రీషియన్, వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండడం విశేషం.



నాలుగు రాష్ట్రాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న **చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి**

ప్రభుత్వ ఆసుపత్రి నాలుగు రాష్ట్రాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒడిశా, ఛత్తేస్ గడ్ రాష్ట్రాల ప్రజలకు ఇదే ప్రధాన ఆసుపత్రి. చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి లో స్పెషలిస్ట్ వైద్యులతో పాటు స్కానింగ్, ఎక్స రే, అన్ని రకాల రక్త పరీక్షలు, డా. ఎన్టీఆర్ వైద్య సేవలు, డయాలసిస్ సేవలు, ఎన్ ఆర్ సీ కేంద్రం, ఎస్ ఎన్ సీ యూ కేంద్రం ఉండడంతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, చింతూరు ఐటీడీ ఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్, డీసీ హెచ్ ఎస్ డా. నీలవేణి డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డా. పుల్ల య్య సహకారం తో ఆసుపత్రి లో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది.

**ఖాళీ స్పెషలిస్ట్ పోస్టులు, సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలి**

ప్రభుత్వలో ఖాళీ గా ఉన్న స్పెషలిస్ట్ వైద్యాధికారుల పోస్ట్ లు భర్తీ చేయాలి. ప్రస్తుతం జనరల్ ఫిజిషియన్, ఈ ఎన్ టీ, ఆర్థోపెడిక్, పెడియట్రిక్ వైద్య పోస్టులు భర్తీ చేస్తే ఇంకా ప్రజలకు వైద్య సేవలు అందించ వచ్చు.

**100 పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్**

ప్రభుత్వ ఆసుపత్రి ఇటీవల 100 పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్ గా ప్రభుత్వం మంజూరు చేసింది దీంతో ఇక్కడ ప్రజల కు త్వరలో నే ఇంకా మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి

## అమలాపురం లో బైరెడ్డి సిద్దార్థ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు

అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి




అమలాపురంలో ఘనంగా వైస్సార్సీపీ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ పుట్టినరోజు వేడుకలు. శ్రీకాంత్ పుట్టినరోజు వేడుకలు కు ముఖ్య అతిధిగా హాజరైన బైరెడ్డి సిద్దార్థ రెడ్డి మాజీ మంత్రి విశ్వరూప్ అంటే చాలా గౌరవం సిద్దార్థ రెడ్డి కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నో, జగన్మోహన్ రెడ్డి నో అర్ధం కావడం లేదు-బైరెడ్డి సిద్దార్థ రెడ్డి మూడు సంవత్సరాలు కష్టపడి పని చేయండి శ్రీకాంత్ చేతుకు బి. పామ్ వచ్చిన రోజే శ్రీకాంత్ గెలుపు లంచానమే కూటమి ప్రభుత్వం లో అక్రమ కేసులు పెడుతున్నారు, ఎవరు భయపడవద్దు. వచ్చేది జగనన్న ప్రభుత్వం బైరెడ్డి సిద్దార్థ రెడ్డి శ్రీకాంత్ పుట్టినరోజు వేడుకలకు వైస్సార్సీపీ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ పుట్టినరోహాజరైన రాష్ట్ర వైఎస్ఆర్సిపి యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి, పినిపే విశ్వరూప్,చిర్ల జగ్గిరెడ్డి, బొమ్మి ఇజ్రాయిల్,కర్రీ పాపారాయుడు,పిల్లి సూర్య ప్రకాష్ రావు, దవులూరి దొరబాబు, జక్కంపూడి గణేష్, పితాని బాలకృష్ణ, పాముల రాజేశ్వరి దేవి, గన్నవరపు శ్రీనివాస్, ధర్మవరపు కృష్ణ, చైతన్యతన్య, చెల్లుబోయిన శ్రీనివాస్, కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు,ఇళ్ల శేష గిరి రావు, కొనుకు గౌతమీ, పందిరి శ్రీహరి, మట్టపర్తి నాగేంద్ర, సంసాని బుల్లినాని, కుడుపూడి భరత్ భూషణం, గుత్తుల చిరంజీవి, ఉండ్రు వెంకటేష్, దొంగ నాగసుధా చిన్న, కొల్లటి దుర్గబ్బాయి, నాతి శ్రీనివాస్,పోగాకు శ్రీను, సరెళ్ల రామకృష్ణ, జాన గణేష్,వంగా గిరిజా కుమారి,కొనుకు బాపూజీ, పులుసుగంటి రాజేశ్వరి, తోరం గౌతమ్,దెంతులూరి రోహిత్ వర్మ, స్వర్ణ, రజని తదితరులుపాల్గొన్నారు.

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డు బంద్**




**యు. కొత్తపల్లి ప్రజా భూమి**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కాకినాడ సమీపంలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ తెలపడంతో అధికారుల అప్రమత్తమయ్యారు తుఫాన్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పరిషత్ కార్యాలయంలో మత్స్యకార నాయకులకు మండల అధికారులకు ఆదివారం ఆర్డిఓ ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర వాయుగుండంగా కాకినాడ కదులుతున్న తరుణంలో మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లకుండా చూసే బాధ్యత మత్స్యకార నాయకులపై ఉందని ఆయన తెలిపారు. మండల స్థాయి అధికారులు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలను సురక్షితంగా చూసే బాధ్యత ప్రతి అధికారి పై ఉందని తెలిపారు అవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దని ఆయన కోరారు ఈ సమావేశంలో ఎమ్మార్వో జి. చిన్నారావు, ఎంపీడీవో లక్ష్మీ రెడ్డి పలు అధికారులు, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు .

ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డు బంద్

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డు ను రెండు రోజులపాటు బంద్ చేసినట్లు కొత్తపల్లి ఎస్సై వెంకటేష్ ఆదివారం తెలిపారు. తీర ప్రాంతం అలలు తీవ్రతగా ఉంటాయని వాహనదారులు ఇబ్బందులకు గురి కాకుండా ముందస్తుగా బీచ్ రోడ్డును ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బందు చేసినట్లు తెలిపారు కాకినాడ వెళ్లేవారు పిఠాపురం మీదగా కాకినాడ చేరుకోవాలని ఆయన సూచించారు. నేమం, ఉప్పాడ రింగ్ రోడ్డు వద్ద వాహనాలు వెళ్లకుండా భారీ కేడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని వాహనదారులు గమనించి సహకరించాలని కోరారు.

## పీఎం శ్రీ పాఠశాలల్లో స్కౌట్ అండ్ గైడ్ యూనిట్లు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం - విద్యార్థి జీవితానికి స్కౌట్ అండ్ గైడ్ దిశా నిర్దేశం. రాష్ట్రంలోని 935 పి.ఎం.శ్రీ పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు స్కౌట్ అండ్ గైడ్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కౌట్ టీచర్స్ క్యాంప్ ను ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పి ఎం సి పాఠశాలల్లో విద్యార్థులతో స్కౌట్ ట్రూఫ్ లు ఏర్పాటు చేశామన్నారు. బాల బాలికలకు వేర్వేరుగా స్కౌట్ ట్రూపులు ఏర్పాటు చేసి, వారికి క్రమం తప్పకుండా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. స్కౌట్ అండ్ గైడ్స్ నిమిత్తం సమగ్ర శిక్ష కార్యాలయం ద్వారా ప్రతి పాఠశాలకు రూ 50 వేల రూపాయలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థి జీవితానికి స్కౌట్ అండ్ గైడ్ నిర్దేశం చేస్తుందని విద్యార్థుల్లో నైతిక విలువలు, సేవా భావం, పెంపొందించడం, దేశభక్తి, క్రమశిక్షణ అలవర్చడం స్కౌట్ అండ్ గైడ్ ప్రధాన ఉద్దేశం అన్నారు. ప్రతి పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్ యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా క్రమశిక్షణతో కూడిన సమాజాన్ని రూపొందించ వచ్చున్నారు. తరగతి గదుల్లో స్కౌట్ అండ్ గైడ్స్ కు పీరియడ్లు కూడా కేటాయించినట్లు తెలిపారు. స్కౌట్ అండ్ గైడ్ యూనిట్లు సమర్థవంతంగా పనిచేసే విధంగా పర్యవేక్షణ కూడా జరుగుతుందన్నారు. శిక్షణ శిబిరం కోఆర్డినేటర్ పి రాంబాబు మాట్లాడుతూ తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాలకు చెందిన 77 మంది స్కౌట్ మాస్టర్లకు బేసిక్, అడ్వాన్స్ ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ శిబిరం నిర్వహిస్తున్న తీరును రాంబాబు వివరించారు. శిక్షణ శిబిరంలో కాకినాడ జిల్లా సెక్రెటరీ ఎం వి సత్యనారాయణ, ఎల్వోసి నారాయణ, జె ఎన్ వి గోపాలకృష్ణ, కట్ట కృష్ణ ప్రసాద్, బ్రహ్మేశ్వరరావు, అజారుద్దీన్, శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. అనంతరం కాకినాడ జిల్లాలో బేసిక్ ట్రైనింగ్ పొందిన స్కౌట్ మాస్టర్స్ కు శ్రీనివాస్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు.

## రామచంద్రపురం గ్రామంలో శ్రీ సత్య సాయి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.



రామచంద్రపురం గ్రామంలో శ్రీ సత్య సాయి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం కార్యక్రమంతుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జరిగింది కాకినాడజిల్లాజగ్గంపేట నియోజకవర్గం,కిర్లంపూడిమండలం రామచంద్రాపురంలో,లోక కళ్యాణార్థం, ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఆధ్యాత్మికంగా వర్ధిల్లాలనే లక్ష్యంతో ఈరోజు రామచంద్రపురం గ్రామం లో జ గ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తు మ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో మరియు గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ పర్యవేక్షణలో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సత్యసాయి సేవా సంస్థలు రాష్ట్ర వేదాధ్యయన సమన్వయకర్త డాక్టర్ కొత్తారు సాయి శ్రీ హరిప్రసాద్ శర్మ అన్నారు.ఈ సందర్భంగా తెల్లవారుఝామున ఓంకారం, సుప్రభాతం, బాబా చిత్రపటంతో మహానగర సంకీర్తన, ప్రశాంతి పథాకావిష్కరణ, గోపూజ లింగమూర్తికి మహా న్యాసపూ ర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ భక్తులలో పాపభీతి, దైవప్రీతి, సంఘనీతి కలగజేయాలని, దైవనామస్మరణతో నిరంతరం ఆధ్యాత్మిక జీవితాన్ని గడపాలనే ధ్యేయంతో కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్న 2000 మంది భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి చిట్టిబాబు, జనసేన పార్టీ స్టేట్ ప్రోగ్రామింగ్ కమిటీ ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి సాయి చందు, రామచంద్రపురం ఎంపీటీసీ బండారు ప్రసాద్,తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను జనసేన పార్టీ మండల అధ్యక్షులు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు, తుమ్మలపల్లి చిట్టి కామేశ్వరి, విద్యావిభాగ,సేవాదళ్,యువజన విభాగ సమన్వయకర్తలు, శ్రీ సత్య సాయి సేవా సమితి,భజన మండలిల కన్వీనర్లు, సేవాదళ్ సభ్యులు,.తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మలికిపురం, ప్రజాభూమి ప్రతినిధి.

ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ క్యాంపు కార్యాలయం లో ఆదివారం సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు కాబడిన 32 లక్షల రూపాయల మొత్తాన్ని 38 మంది బాధిత కుటుంబాలకు చెక్కుల రూపంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన ఈ 16 నెలల కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5కోట్ల మొత్తాన్ని 600 మంది రోగులకు వైద్య సహాయం నిమిత్తం రాజోలు నియోజకవర్గంలో అందించాం అని అన్నారు.సీఎం సహాయ నిధి ముఖ్యంగా ని రు పేద బలహీన వర్గాలు వైద్య సహాయంగా లబ్ది పొందాలని రూపొందించిన కార్యక్రమం




అని అన్నారు.కూటమి నాయకులు మరియు గ్రామశాఖ లు, గ్రామ కమిటీలు రోగులకు మనం చేసిన వైద్యసహాయన్ని గ్రామ ప్రజలలోకి తీసుకెళ్ళాలి అని సూచించారు. పార్టీలకు అతీతంగా చెక్కుల పంపిణీ చేస్తున్నాం ఎన్డీఏ కూటమి నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు.అనంతరం సాయం పొందిన బాధిత కుటుంబాలు మాట్లాడుతూ శాసన సభ్యుల వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

సోమవారం , 27 అక్టోబర్, 2025


## కర్నూలు బస్ ప్రమాదంలో ప్రాణాలను రక్షించిన యువకులను సన్మానించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



ప్రజాభూమి,ధర్మవరం

కర్నూలు జిల్లాలో రెండు రోజుల క్రితం చోటు చేసుకున్న ఘోర బస్ ప్రమాదంలో పది మందిని ప్రయాణికులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడిన ధర్మవరం యువకులు హరీష్ కుమార్, జ్ఞానేంద్ర, వంశీ లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఆదివారం మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం పట్టణంలోని ఈ యువకుల నివాసాలకు వెళ్లి, వారిని కలుసుకుని వారి ధైర్యసాహసాన్ని ప్రశంసిస్తూ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్న వేళ, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు లాగి రక్షించిన ఈ యువకుల చర్య మానవత్వానికి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. మన సమాజంలో ఇలాంటి ధైర్యవంతులైన యువకులు ఉండటం గర్వకారణం. ప్రాణాలు ప్రమాదంలో ఉన్నప్పటికీ వారు చూపిన సేవా మనోభావం ప్రతి యువతకు ఆదర్శం. మానవత్వం ముందు భయాన్ని జయించడం, సేవా తపనతో ముందుకు రావడం అనేది నిజమైన వీరోచిత చర్య అని అన్నారు. మీ సేవా తపనకు నా హృదయపూర్వక అభినందనలు అని పేర్కొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందజేసిన బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి.



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గత కొన్ని ఏళ్లుగా క్రికెట్ క్రీడాకారులు తమకున్న స్తోమత ప్రకారం క్రికెట్ ఆట ఆడుకుంటూ ఉండేవారు. సరి అయిన, నాణ్యత కలిగిన క్రికెట్ క్రీడా సామాగ్రి లేకపోవడంతో ఎంతో నిరుత్సాహానికి గురయ్యేవారు. దీంతో బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి తనవంతుగా క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రూ.30 వేల విలువ చేసే క్రీడా సామాగ్రిని క్రికెట్ క్రీడాకారులకు అందజేశారు. డోలా రాజారెడ్డి మాట్లాడుతూ.. మన ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే కాకుండా క్రీడల పట్ల కూడా ఎంతో శ్రద్ధతో ఉన్నారని, వారి సూచనల మేరకు తనవంతుగా, ఒక క్రీడాకారునిగా ఈ క్రీడా సామాగ్రిని ఇవ్వడం నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. అనంతరం క్రికెట్ క్రీడాకారులు డోలా రాజారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాల్మీకులు అన్ని రంగాల్లో రాణించాలి

### -కొట్నూరులో ఘనంగా వాల్మీకి జయంతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రామాయణం ద్వారా విశ్వ మానవాళికి పరివర్తన మార్గాన్ని తెలియజేసి పరివర్తన మార్గాన్ని చూపిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి వారసులుగా వివిధ రకాలుగా పరివర్తన ను మంచి వైపు నడిచి సమాజంలో గౌరవ మర్యాదలతో మెలగాలని సూచించారు. ఆదివారం వాల్మీకి జయంతి మహోత్సవం హిందూపురం మున్సిపల్ పరిధిలోని కొట్నూరులో వైభవంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యోతుల తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి వాల్మీకి దేవాలయంలో సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు వెంకటరమణప్ప, నాయకులు శివశంకర్, ఆదినారాయణప్ప, ఆకుల సూరి, ఎన్.బి.కె.రాజు, సోమశేఖర్, చంద్రశేఖర్, నంజుండ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## 28 న జరగనున్న ర్యాలీని విజయవంతం చేయండి..!

### - వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ పిలుపు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

కూటమి ప్రభుత్వం చేపట్టనున్న పి పి పి విధానంలో ప్రైవేట్ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ యత్నానికి వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 28న నిర్వహించనున్న భారీ ర్యాలీని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గుంతకల్లు పట్టణంలో ఆదివారం వైఎస్సార్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు నక్కా నారప్ప అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్, జిల్లా అధ్యక్షుడు వాల్మీకి వంశీ, ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు అక్షయ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వంశీ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పిపిపి విధానం ద్వారా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను 66 సంవత్సరాల వరకు ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మెడిసిన్ వంటి ఉన్నత విద్య అందకుండా అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తోందని విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ విద్యార్థి విభాగం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం దిగివచ్చే వరకు ఈ ఉద్యమానికి విద్యార్థి సంఘాలన్నీ ఐక్యమై బలపరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ ఎస్ యు మండల అధ్యక్షుడు అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు గణేష్, నాయకులు అజయ్, మధు, ఎన్ఎస్ యుఐ నాయకులు రవి, స్రవంత్, మధుచంద్ర, ఆరిఫ్, లలిత్, ఏవీఎస్ విద్యార్థి నాయకులు రవి వాషిం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు



## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

### -వైకాపా ప్రజా ఉద్యమ పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మాజీ ముఖ్యమంత్రి , వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటికరణ చేసేందుకు ప్రయత్నిస్తోందని, దీనిపై ప్రజలందరూ ఉద్యమించాలని నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైకాపా చేపట్టిన ప్రజా ఉద్యమం గోడపత్రికలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ,మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి పేదలకు విద్యా, వైద్యం దూరం చేయాలని చూస్తున్నారని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఫీజులు చెల్లించుకోలేని పేద విద్యార్థులు ప్రతిభ ఆధారంగా నైపుణ్యంతో వైద్య విద్యను అభ్యసించడానికి ఎంతో శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం చంద్రబాబు నాయుడు బినామీలకు ఈ మెడికల్ కళాశాలలను అప్పచెప్పి వారి ద్వారా వైద్య విద్యను వ్యాపారంగా మలుచుకోవాలని ఒక దూరదృష్టితో ముందుకు వెళ్తున్నారని మండిపడ్డారు. రాజధాని అంటూ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, అయితే కోట్లాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే ఆధునిక దేవాలయాల కోసం ఈ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు ఖర్చు చేయలేదా అంటూ ప్రశ్నించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అనుబంధ విభాగాల నాయకులు, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు , పట్టణ అధ్యక్షులు, మండల కన్వీనర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కమిటీ సభ్యులు, వివిధ శాఖల మాజీ చైర్మన్ లు, మాజీ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సచివాలయ కన్వీనర్లు, మాజీ గృహ సారథులు, విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం నాయకులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు-జిల్లాలో నేరాల అదుపు కోసం కార్డెన్ సెర్చ్

### -నేరస్తులు, రౌడీ షీటర్ల పై ఉక్కు పాదం-77 ద్విచక్ర వాహనాలు, ఏడు ఆటోలు సీజ్

### -శాంతి భద్రతను కాపాడటమే ధ్యేయం ఎస్పీ సతీష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. ఆదివారం ఉదయం ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో గుడ్డం, త్యాగరాజ నగర్, ఆర్టీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రతి ఇంటిని సోదాలు చేశారు, రౌడీ షీటర్లు, పాత నేరస్తుల ఇళ్లకు వెళ్లి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎస్పీ నేతృత్వంలో ఇద్దరు డీఎస్పీలు 5 మంది సీఐలు, 8 మంది ఎస్సైలు,మొత్తం 120 మంది పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ప్రతి ఇంటిని, పరిసర ప్రాంతాలను తనిఖీ చేసి, ముఖ్యంగా రౌడీ షీటర్లు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల ఇళ్లను పరిశీలించారు. ఇందులో భాగంగా నెంబర్ ప్లేట్లు, రికార్డులు లేని 77 ద్విచక్ర వాహనాలు, 7ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లకు ప్రవర్తన మార్చుకుని మెలగాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు పకడ్బందీ సోదాలు కొనసాగుతాయని తెలిపారు. ముఖ్యంగా చిలమత్తూరు రేప్ కేసులో నేరస్తులైన ఎరికల కావడి నాగేంద్ర, సాకే ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ ఇళ్లతోపాటు మోడల్ కాలనీలో ఉంటున్న దాసరి అరుణ్, ఇస్మాయిల్, వసీం ఇళ్లను కూడా తనిఖీ చేసి హెచ్చరికలు జారీ చేయడం జరిగిందన్నారు. వీరితోపాటు రౌడీ షీటర్ల ఇళ్లను కూడా తనిఖీ చేసి నేరాలకు ఎందుకు పాల్పడుతున్నారు, వీటికి గల కారణాలేమి, ఆర్థిక పరిస్థితులు ఏ విధంగా సహకరిస్తున్నాయి తదితర అంశాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ వరుసగా నేరాలకు పాల్పడుతున్న వారిలో దుర్గాప్రసాద్ ముఖ్య నిందితుడిగా ఉన్నాడని, వారి ఇంటి నుంచే మరో ఇద్దరూ నుంచి ముగ్గురు వరకు నేరస్తులు తయారవడం జరిగిందని తెలిపారు. ఒక ముఠాగా ఏర్పడిన వీళ్ళ ఇళ్లను కూడా తనిఖీలు చేయడం జరిగిందని, వారి మానసిక స్థితులు ఎలా ఉన్నాయని తెలుసుకోవడం జరిగిందన్నారు. మరోసారి నేరానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేశామన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సోదాలు చేపట్టి నేరాలు అరికట్టే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అయితే రాత్రి సమయాల్లో తాగి గొడవలు, అల్లర్లు చేసే వారిపై కొత్త రౌడీ షీట్లు తెరవబడతాయని హెచ్చరించారు.

## కార్మికుల హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

### -రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలి -సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎన్నికలకు ముందు కూటమి సర్కార్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కారంలో భాగంగా ఎన్నో హామీలను ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన అనంతరం ఒక్క హామీని సైతం నెరవేర్చలేదని సిఐటియు జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కల్లూరు సుబ్బారావు ఉద్యానవనంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జెడ్.పి. శ్రీనివాసులు, ఈఎస్ వెంకటేష్ ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, పట్టణం సుందరీకరణ కోసం ప్రతినిత్యం సేవలు చేస్తున్న దళిత కార్మికులను కూటమి సర్కార్ పూర్తిగా విస్మరించిందన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా పురపాలక సంఘాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కనీసం భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పులు సైతం ఉల్లంఘించి, కనీస వేతన చట్టాన్ని సైతం అమలు చేయడం లేదన్నారు. 40 సంవత్సరాల పాటు సేవలు అందించిన కార్మికులు విశ్రాంతి తీసుకుంటే వారికి ఒక్క రూపాయి సైతం ఇవ్వకుండా ఇంటికి పంపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నంతకాలం పురపాలక సంఘంలో వెట్టి చాకిరి చేయించుకుని, అనారోగ్యంతో మృతి చెందితే కార్మికులకు మట్టి ఖర్చులకు సైతం నయా పైసా విదల్చడం లేదన్నారు. ఇచ్చిన ప్రతి హామీని కూటమి సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు జగదీష్, మూర్తి, మల్లయ్య, మురళి, రామాంజినప్ప, శ్రీరాములు, అంజి, శంకర, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం ఎంపిక**

హిందూపురం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శిగా మురళి, అధ్యక్షులుగా మూర్తి, కోశాధికారిగా మల్లయ్య, ఉపాధ్యక్షులుగా రామాంజినప్ప, శ్రీరాములు, అంజి, సహాయ కార్యదర్శులుగా బాబాయ్య, శంకర, సి మూర్తి లలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎంపికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పందించి, వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. సాధ్యం కాని పక్షంలో కార్మికులను కలుపుకొని సమస్యలు పరిష్కారమయ్యే వరకు రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు.

## ధర్మవరంలో ఉచిత మెగా వైద్య శిబిరమునకు విశిష్ట స్పందన.. యువర్ ఫౌండేషన్



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వహించినట్లు యువర్స్ ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ బి వి సుబ్బారావు, రాధాకృష్ణ, చాంద్ భాషా, జయరాం, వంక దారి మోహన్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ.. ఈ మెగా వైద్య శిబిరమునకు దాతగా కీర్తిశేషులు డాక్టర్ సింగనమల నాగమణి జ్ఞాపకార్థం, యువర్స్ ఫౌండేషన్, కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బివి. సుబ్బారావు, జనరల్ ఫిజీషియన్ వీరభద్రయ్య, దంత వైద్య నిపుణులు డాక్టర్ మనోజ్ కుమార్, ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు భాను కిరణ్, జనరల్ సర్జన్ డాక్టర్ కొండయ్య, ఆప్తాలమిక్ అసిస్టెంట్ షేక్ సికిందర్ పాల్గొని రోగులకు వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా వివరించడం జరిగిందని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 300 మందికి రోగులకు చికిత్స నిర్వహించి, 15 రోజులకు సరిపడు మందులను కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అవసరమైన వారికి వివిధ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించామని తెలిపారు. యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు కూడా తాము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శిలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్, క్యాంపు చైర్మన్లు పోలా ప్రభాకర్, షేక్ చాంద్ భాషా, చౌట్టిపల్లి రాధాకృష్ణ, విఆర్సి గుప్తా, గర్రె రమేష్ బాబు, వై కే శ్రీనివాసులు, నాగార్జున, రామాంజనేయులు, కేతాలోకేష్, కోటేశ్వరరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల ఉన్నతికి ప్రతిబంధకంగా మారనున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రక్రియ

### - రచ్చబండ కార్యక్రమంలో గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు పూనుకోవడం అంటే.. రాష్ట్రంలో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్య వంటి వృత్తి విద్యను అభ్యసించేందుకు అది ప్రతిబంధకంగా మారుతుందని గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రైవేట్ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సాగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వైసిపి ఆధ్వర్యంలో ఆదివారం గుంతకల్లు మండలం వైటీ చెరువు, గొల్లలదొడ్డి గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో నైరుతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు వృత్తి విద్య లాంటి ఉన్నత చదువులను అభ్యసించేందుకు వీలుగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను తీసుకొస్తే.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు పరం చేయడానికి పూనుకోవడం వల్ల వైద్యవృత్తి వంటి ఉన్నత చదువులను అభ్యసించి రాణించాలనుకుంటున్న పేద విద్యార్థులకు ఈ ప్రక్రియ ప్రతిబంధకంగా మారనుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి వారి సంక్షేమానికి, అభ్యున్నతికి పాటుపడ్డారని పేర్కొన్నారు. అయితే ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి పథకాలను అచ్చుగుద్దినట్లు కాపీ కొడుతూ కేవలం వాటిని పేర్లు మారుస్తూ అవే పథకాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పెద్దగా ప్రజాదరణ పొందకపోగా అర్హులైన లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆమె విచారం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే.. ప్రభుత్వ పాలనపట్ల, సంక్షేమ పథకాల అమలు తీరు తెన్నుల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి వ్యక్తం అవుతోందన్నారు. అందువల్లే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గుంతకల్లు నియోజకవర్గంలో వైసీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న రచ్చబండ కార్యక్రమానికి పల్లె పల్లెన ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత మరింత పెరిగి తిరిగి వైసిపిని ప్రజలు ఆదరించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ, మండల వైసిపి పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఆర్. ఖలీల్, రాము, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బాబురావు, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు రంగనాయకులు, యువజన విభాగం అధ్యక్షుడు అబ్దుల్ బాసిద్, సీనియర్ నాయకులు జయరామిరెడ్డి, సోమిరెడ్డి, వైటి చెరువు వైసిపి నాయకులు నరసింహులు, సిపాయి బాష, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మాదన్న, జయన్న, నరసప్ప, దశరథ, హరిశ్చంద్ర, పక్కీరప్ప, నాగన్న, నారాయణస్వామి, పుల్లయ్య, ఆదినారాయణ, అంజి తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణకు గుత్తి కోట చరిత్ర పుస్తకం అందజేత

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణకు చారిత్రక నేపథ్యం కలిగిన గుత్తి కోట ప్రాశస్త్యాన్ని తెలియజేసే పుస్తకాన్ని గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి అందజేశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ తనయుడి వివాహానికి గుత్తి కోట వాస్తవ్యులు కీర్తిశేషులు చౌదరి బసవరాజు మనవడు గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్, గుత్తి కరణం కీర్తిశేషులు హనుమంతరావు కుమారులు రంగనాథరావు, సత్యనారాయణ రావు, గుత్తి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది



కీర్తిశేషులు నిట్టూరు శివరావు కుమారుడు రామకృష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్ గుత్తి కోట ప్రాశస్త్యాన్ని తెలియజేసే పుస్తకాన్ని అందజేశారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

సోమవారం , 27 అక్టోబర్, 2025


## భారీ వర్షాల వల్ల పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల



జిల్లాలో తుఫాను ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షాల వలన నీట మునిగిన పంటల రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలోపత్తి, సజ్జ, జొన్న, వేరుశనగ, వరి, పొగాకు, కూరగాయ ల పంటలు, మొక్కజొన్న, మిరప, టమోటా, తదితర పంటలు నీట మునగడంతో రైతులు భారీగా నష్టపోయారని ఆవేదన వ్యక్తపరిచారు. లక్షలాది రూపాయలు అప్పులు చేసి వేసిన పంటలు చేతికొచ్చే దశలోఈ విధంగా నీట మునగ డంతో రైతులు లబోది అంటున్నారన్నారు .జిల్లా వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికను పంపాలన్నారు. నష్టపోయి న రైతులకు ప్రభుత్వం పంట నష్టం పరిహారం అంద జేయాలని ఆయన కోరారు. జిల్లాలో దాదాపు వేల హెక్టార్లలో పంట నష్టం సంభవించిందని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోకుంటే రైతులు ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారని ఆయన అన్నారు.

## సబ్సిడీ శనగ విత్తనాల కోసం రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు

### మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలంలో రబీ సీజన్ లో శనగ పంట సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం సబ్సిడీతో శనగలు అందిస్తుందని మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలోతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మండలానికి 500 క్వింటాళ్ల శనగలు మంజూరు అయినట్లు తెలిపా రు. శనగ సాగు చేసే రైతులు రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని తెలిపారు. శనగల పూర్తి ధర క్వింటాలకు రూ 7800 కాగా రాయితీ క్వింటాల్ కు రూ 1950 పోను రైతు వాటా క్వింటాల్ కు రూ 5850 కట్టవలసి ఉంటుంది అని తెలిపారు. ప్రతి రైతుకు విస్తీర్ణాన్ని బట్టి గరిష్టంగా ఐదు బ్యాగులు (100 కేజీ) పంపిణీ చేస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యక్రమం ముగిసిన వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా శనగ విత్తన పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. సబ్సిడీ ద్వారా శనగలు తీసుకున్న రైతులు తప్పనిసరిగా పంట సాగు చేసి రబీలో పంట నమోదు చేయించుకోవా లని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులం దరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## శిధిలావస్థకు చేరిపోయిన బీసీ హాస్టల్ బిల్డింగ్ సమస్యకు పరిష్కారం చూపండి

### కమిషనర్, చైర్మన్ లకు కౌన్సిలర్ విన్నపం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నగిరిగుట్ట చిన్నన్న రూములు 25 వార్డులో శిధిలావస్థకు చేరిపోయిన బీసీ హాస్టల్ ను పునరుద్ధరించేందుకు మున్సిపల్ కమిషనర్ రాముడు, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు చర్యలు తీసుకోవాలని ఆ వార్డు కౌన్సిలర్ మల్లికార్జున విన్నవించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 25వ వార్డులో ఉన్న బీసీ హాస్టల్ పాడుపడిపోవడంతో పాములు,పందికొక్కు లు ఇళ్లల్లోకి వస్తున్నాయని ఇక్కడ ప్రజలు భయ భ్రాంతులు చెందుతున్నారు అన్నారు. తక్షణమే అధికారుల స్పందించి బీసీ హాస్టల్ ను పునరుద్ధ రించాలని లోపల ఉన్న చెత్తాచెదారాలను తొలగిం చాలని ఆయన కోరారు. అలాగే ఇక్కడ గతంలో ఇక్కడ ఉన్న బీసీ హాస్టల్లో ఎలక్షన్ బూతు ఉండేద ని,ఈ వార్డు ప్రజలకు ఓట్లు వేసేందుకు అనుకూలం గా ఉండేదని, ఇక్కడున్న బూతు వేరేచోటికి మారిస్తే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని వెంటనే ఈ బీసీ హాస్టల్ బిల్డింగ్ సమస్యను పరిష్కరించా లని ఆయన కోరారు. వర్షం పడితే ఇక్కడ నీళు నిలబడి బురద ఏర్పడి దోమలు విపరీతంగా ఉన్నాయని, ఈ దోమల వలన ఇక్కడి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వెంటనే ప్రత్యామ్నా య ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుపాకుల బాలసుబ్రమణ్యం, రాజా తదితరులు పాల్గొన్నారు

## ప్రజా వైద్యం, వైద్య విద్య ప్రైవేటీకరణ కాకుండా మీరు చేసే సంతకం మీ పిల్లల భవిష్యత్తుకు భరోసా

### 25 వ వార్డులో కోటి సంతకాల సేకరణ

ప్రజాభూమి,పులివెందుల

ప్రజా వైద్యం, వైద్య విద్య ప్రైవేటీకరణ కాకుండా మీరు చేసే సంతకం మీ పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప లు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని చిన్నన్న రూములు 25 వ వార్డులో వైకాపా యువ నాయకుడు పోరెడ్డి జస్వంత్ రెడ్డి (నాని), కౌన్సిలర్ మల్లికార్జున,,అంజనప్ప, తుపాకుల బాల సుబ్రమ ణ్యం(సుబ్బు), తుపాకుల మహేంద్ర కుమార్ ల ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ లు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నప ల్లె కిషోర్, మాజీ చైర్మన్ చిన్నప్ప లు హాజరై కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలతో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి వివరించి వారితో స్వచ్ఛందంగా సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నా రు. 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అందుబాటు లోకి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మం లోవైకాపా నాయకులు మాజీ కౌన్సిలర్ తుపాకుల రమణ, గిరి, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వర్షం నీటికి మునిగిన పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి

### నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే తో రైతుల ఇక్కట్లు

### రోడ్డుపై నీళ్లు పొలాల్లోకి పంట నాశనం అవుతుందంటున్న రైతులు

### పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాభూమి, పులివెందుల



బెంగళూరు టు విజయవాడ నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే రోడ్డుకు భూములు ఇచ్చిన రైతుల పొలాలలోకి రహదారి మీద పడిన వర్షపు నీరు చేరి పంటలు నాశనం అవుతున్నాయని వేముల మండలం చింతల జూటూరు, పెద్ద జూటూరు, నల్లచెరువు పల్లి, గ్రామాల రైతులు వాపోతున్నారు. నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో పంట పొలాలలోకి నీళ్లు రాకుండా చూడాల్సిన గుత్తేదారులు పంట పొలాల్లోకి నీళ్లు వచ్చే విధంగా రోడ్డు ఏర్పాటు చేశారని రైతులంటున్నారు. ఎన్నోసార్లు వారిని అడ్డగించిన అధికారులకు తెలియజేసిన ప్రజాప్ర తినిధులకు తెలియజేసిన వారి పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా వర్షాలు పడినప్పుడు రోడ్డులో నీళ్లు పొలాల్లోకొస్తే పంట ఏ విధంగా పండించుకోవాలని రైతులంటున్నారు. రోడ్డు వేశారులే అనిపొలంలో పంట వేస్తే వర్షం పడినప్పుడు నీళ్లన్నీ పొలాల్లోకి వచ్చి పంట నిట్ట నిలువునా మునిగిపోయి కుళ్ళి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రీన్ ఫీల్డ్ హైవే సంబంధించిన గుత్తేదా రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు వచ్చి మా సమస్యను పరిష్కరించాలని రైతుల కోరుతున్నా రు. గతంలో కూడా ఇదే విధంగా వర్షాలు పడి పంటలు నీట మునిగిపోయి కుళ్ళిపోయి లక్షల రూపాయలు నష్టం వచ్చిందని రైతన్నలు అంటున్నారు.

**నీట మునిగిన పంటకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి**

**ప్రజా ప్రతినిధులు అధికారులు మాకు న్యాయం చేయాలి**

గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే రహదారి ఏర్పాటు చేసినందుకు మాకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఈ ఏర్పాటు చేయడం వలన రోడ్డులోని వర్షపు నీరు పొలాలలోకి వచ్చి పంట అంతా నీటి పాలవుతుం దని రైతన్న చింతూరు గ్రామానికి చెందిన అన్నా రెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నాకు నేషనల్ హైవే రహదారి సమీపంలో 15 ఎకరాల భూమిలో 5 ఎకరాలు రోడ్డుకు పోయిం దని, నష్టపరిహారం చాలా తక్కువ ఇచ్చినప్పటికీ రోడ్డు వచ్చిందన్న ఆనందంతో పట్టించుకోవడం లేదని, కానీ రోడ్డులో నీళ్లు పొలాల్లోకి రావడంతో లక్షల రూపాయలు నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. వర్షపు నీటిలో మునిగిపోయిన పంటకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పరిష్కారం చూపాలని ఆయన కోరారు.

## గ్రంథాలయ చైర్మన్ జంబాపురం రమణా రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



కడప జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణా రెడ్డి ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఆదివారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకొని, శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం కుదుట పడుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. త్వర గా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని మనస్ఫూ ర్తిగా ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూర రెడ్డి , జమ్మలమడుగు చిన్నా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలతో గుర్తింపు సాధ్యం- ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి

ప్రజాభూమి, వేంపల్లె




సామాజిక సేవలతో తమ గుర్తింపు సాధ్యమని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ జె.దీప్తి అన్నారు. ఏడు రోజుల పాటు ఎన్ఎస్ఎస్ 11,13,14,15 విభాగాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలకు, విద్యార్థులకు సామాజిక ఆర్థిక సర్వే, సేంద్రీయ వ్యవసాయం, మాదక ద్రవ్యాల నిర్మూలన తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. గ్రామాల్లోని ప్రజలు చైతన్యవంతం కావడం, వివిధ అంశాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని డా.జె.దీప్తి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగాల అధికారులు డా.తిరుపతి రెడ్డి, గోవర్ధన్, సుబ్బరాయుడు, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

## మానవత సేవలు విస్తృతం చేసేందుకు కృషి

### - మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సేవలను మరింత విస్తృతం చేసేందుకు కృషి చేయాలని ఆ సంస్థ మండల శాఖ చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి వెల్లడించారు. ఆదివారం స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో మానవత సంస్థ మాసాంతర సమావేశం ఏర్పాటు చేశారు. చైర్మన్ బంద్రెడ్డి చక్రపాణి రెడ్డి, అధ్యక్షుడు డా.యోగశ్వర బాబు లు పలు అంశాలపై దిశానిర్దేశాలు చేశారు. ప్రతి ఒక్కరూ ఉత్తమ సమాజ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలని, వీటికి అణుగుణంగా ప్రజల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పించాలని సంస్థ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. సమాజంలోని నిరాశ్రయులు, అభాగ్యులు, అనాథల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని, వీరికి మానవత సంస్థ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అలాగే భవిష్యత్ కార్యాచరణ గురించి సభ్యులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కావలి క్రిష్ణతేజ, డా.రాజారాం, బాలాజీ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడలో యజ్ఞం లాగా కోటి సంతకాల సేకరణ

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్రం లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన 17 మెడికల్ కళాశాలలను కూటమి ప్రభు త్వం ప్రైవేటీకరణ చేస్తున్న నేపథ్యంలో ప్రైవేటీక రణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా ఉద్యమం లో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పులివెందుల పట్టణంలో వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు . పులివెందుల పట్టణంలోని సుజాత థియేటర్, జూబ్లీ బస్టాప్, ప్రశాంత్ నగర్, నగరి గుట్ట, పుల్లారెడ్డి హాస్పిటల్ ప్రాంతాల లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి స్వచ్ఛందంగా సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్,వైఎస్ మనోహర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి ,మధుసూదన్ రెడ్డి , లు హాజరై సంతకాలు ప్రజలతో చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వలన ప్రజలకు కలిగే నష్టం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జశ్వంత్ రెడ్డి, మహి, అరుణమ్మ, రఫీ, బ్యాటరీ ప్రసాద్, కౌన్సిలర్ లు మల్లికార్జున, ఎస్టీ నాయకులు అంజనప్ప, పాల్గొన్నారు.

## గంగల చెరువు పొంగిపొర్లింది - రైతులలో సంతోషం

### మెంతా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించిన తహసిల్దార్

ప్రజాభూమి ఒంటిమిట్ట:



దాదాపు నాలుగేళ్ల తర్వాత చిన్న కొత్తపల్లి సమీపంలోని గంగల చెరువు నిండిపోవడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఎండా కాలాల్లో ఎండిపోయిన ఈ చెరువు ఇప్పుడు పొంగిపొర్లుతూ గ్రామ ప్రజలకు పండుగలా మారింది. గ్రామస్తులు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ, కర్పూరం, టెంకాయ సమర్పించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్ రెడ్డి, ఆర్.ఐ. భాస్కర్ రెడ్డి, నీటి సంఘం చైర్మన్ కట్ట వెంకటరమణ, విఆర్ఓ నికిత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అధికారులు చెరువు పరిసరాలను పరిశీలించి నీటి మట్టం, భద్రతా పరిస్థితులను సమీక్షించారు ఈ సందర్భంగా తహసిల్దార్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ,"దీర్ఘ విరామం తర్వాత చెరువు నిండడం సంతోషకరం. ఇబ్రహీంపేట, చిన్న కొత్తపల్లి, గంగ పేరూరు, రాజుగుడిపల్లి గ్రామాలకు ఇది మేలు చేస్తుంది. అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన 'మెంతా' తుఫాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉండాలి," అని సూచించారు నీటి సంఘం చైర్మన్ వెంకటరమణ మాట్లాడుతూ, చెరువు నిండడంతో పంట నీటి అవసరాలు తీరుతాయని, భూగర్భజలాలు పెరుగుతాయని తెలిపారు. చెరువు నీరు తిరిగి చేరడంతో రైతుల ముఖాల్లో మళ్లీ ఆనందం వెల్లివిరిసింది.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేక పోరాటంలో భాగస్వామ్యం కావాలని వైసీపీ పిలుపు

### సిఐటియు, సిపిఎం నేతలను ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

ప్రజాభూమి ఒంటిమిట్ట:




రైల్వేకోడూరు: రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పిపిపి (పి పి పి) విధానంలో ప్రైవేట్ రంగానికి అప్పగించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ, వైసీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 29న జరగనున్న రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగస్వామ్యం కావాలని వైసీపీ రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు ఆయన కోడూరు సిఐటియు కార్యాలయానికి వెళ్లి సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. చంద్రశేఖర్, సిపిఎం నాయకులు లింగాల యానాదయ్య, బొజ్జ శివయ్య, నాగిపోగు పెంచలయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు లతీపు, బాలాజీ, జగదీష్ తదితరులతో సమావేశమై ఆందోళనలో పాల్గొనమని ఆహ్వానించారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, "మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులో ఉండకుండా చేస్తుంది. కమ్యూనిస్టులు, వామపక్షాలు ఎప్పుడూ ప్రజల తరఫున నిలబడ్డారు. ఈ పోరాటంలోనూ మీ మద్దతు కావాలి," అని పేర్కొన్నారు దీనికి సిఐటియు, సిపిఎం నాయకులు ప్రతిస్పందిస్తూ,"ప్రజా ప్రయోజనాల కోసం మేము ఇప్పటికే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తున్నాం. వైసీపీ ప్రతినిధుల ఆహ్వానం రాష్ట్ర నాయకత్వానికి తెలియజేస్తాం. ఐక్య కార్యచరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటాం," అని తెలిపారు వామపక్షాలతో రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే సంప్రదింపులు కొనసాగుతున్నాయని శ్రీనివాసులు వివరించారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జడ్పీటీసీ రత్నమ్మ, మాజీ జడ్పీటీసీ మావెళ్ల రాజేశ్వరి, మండల నాగేంద్ర, నందా బాల, ఎంపీటీసీ బండారు మల్లీ, సిద్దయ్య, రమణ, దుర్గయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ముంచుకొస్తున్న మొంథా తుఫాను

### మూడు రోజులపాటు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమి,పులివెందుల



ముంచుకొస్తున్న మెంథా తుఫానుతోపులివెందుల డివిజన్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్డిఓ చిన్నయ్య ఒక ప్రకటనలోతెలియ జేశారు. నేటి నుంచి 29వ తేదీ మూడు రోజులు వాతావరణ కేంద్రం సూచనల మేరకు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశముల మేరకు మెంథా తుఫాను ప్రభావము వలన కడప జిల్లా మొత్తం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అదితి సింగ్ రెడ్ అలెర్ట్ ను ప్రకటించారన్నారు. కావున ప్రజలు జాగ్రతలు పాటించి సురక్షితముగా ఉండాలని ఆయన కోరారు. ముఖ్యంగా మట్టి మిద్దెలలో నివాసం,పెద్ద పెద్ద చెట్ల క్రింద ఉండకూడదని, వాగులు, వంకలు, నదులు, చెరువులు అలాగే గండి క్షేత్రం ఎదురుగా ఉన్నటివంటి పెన్నా నది లో భక్తులు ఎవ్వరు దిగకూడదన్నారు. చిన్న పిలలు, ముసలి వారు, గర్భిని స్త్రీలు, ప్రసవ కాలమునకు దగరగా ఉన్నా మహిళలు వారి పట్ల ప్రత్యకమైన శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలోని తాసిల్దార్ కార్యాలయాలలో, అలాగే ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.సింహాద్రిపురం మండలంవీఆర్వో నిరంజన్ కుమార్ 6302545306,ఆపరేటర్ 8328509819, వేంపల్లి మండలం వీఆర్ఓ -9959706523,వీఆర్ఓ-97037395 57, పులివెందుల మండలంఆర్ఐ - 9951772718, వీఆర్ఓ - 8978811567,తొండూరు మండలం 7569150977, వీఆర్వో8328505068,లింగాల మండలం 9493778390,వీఆర్ఓ - 77990770 84, వేంపల్లి మండలం వీఆర్ఓ - 9959706523, వీఆర్ఓ - 9703739557, పులివెందుల మండల, ఆర్ఐ - 9951772718,వీఆర్ఓ - 8978811567, వేముల మండలం 8328289319,820082425, చక్రాయపేట మండలం 8978811567, వీరపునా యన పల్లె మండలం 9160709639, పులివెందుల రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ఆర్డీవో చిన్నయ్య 9849904111,8919134718 అత్యవ సర పరిస్థితుల్లో నెంబర్లకు ఫోన్ చేయాలని ఆర్డిఓ తెలిపారు. అలాగే గ్రామ మండల స్థాయి అధికా రులు ప్రజలకు సహకరించాలని ఆయన కోరారు.

## వైభవంగా శ్రీ మానసాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ప్రజా భూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం పరిధిలోని కడప చెన్నై జాతీయ రహదారి కనుమలోపల్లిలో వెలసిన శ్రీ మానసాదేవి ఆలయంలో ఆదివారం మానసాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సిరిగళ్ళ లక్ష్మయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మంగారి మఠం శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామి, దేవరచెరువు శ్రీ మతాంగానందగిరి మహాస్వామి మాతంగ మహాపీఠాధిపతులు హాజరయ్యారు. వారికి ఆలయ ధర్మకర్త సిరిగళ్ళ లక్ష్మయ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మద్యాహ్నాం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలు పుట్ట వద్ద పూజలు నిర్వహించి మ్రొక్కులు చెల్లించారు.

# ప్రజాభూమి



## తుఫాన్ నేపథ్యంలో కొత్తపేట నియోజకవర్గ అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజభూమి కొత్తపేట ప్రతినిధి.



కొత్తపేట - ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మార్పుచెందింది. నేడు, రేపు తుపానుగా మారి మంగళవారం రాత్రి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉండటంతో కొత్తపేట నియోజకవర్గ అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తుఫాన్ తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులుతో పాటు రేపు, ఎల్లుండి కోస్తాంధ్రలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మరీ ముఖ్యంగా విద్యుత్ శాఖ వినియోగదారులు, రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు వారికి తగిన సమాచారం అందించాలని, ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యుత్ శాఖకు సంబంధించి జిల్లాలో అమలాపురం, రామచంద్రపురంలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారని, ప్రభుత్వ అధికారుల సూచనలు పాటించాల్సిందిగా కోరుచున్నానన్నారు. కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయం నందు కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. 08855244299, 8500238258 అత్యవసర పరిస్థితుల్లో ఈ నెంబర్లను సంప్రదించ వచ్చునని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.

## గణేష్ కుటుంబానికి మంత్రి దుర్గేష్ పరామర్శ

ఆలమూరు, ప్రజా భూమి



ఆలమూరు మండలం చెముడులంక సిద్దిరెడ్డి గణేష్ కుటుంబాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం పరామర్శించారు. గణేష్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. కడియం మండలం జనసేన పార్టీలో గణేష్ చురుగ్గా ఉండేవాడు. అందుకనే దుర్గేష్ చెముడులంక గణేష్ ఇంటికి వచ్చి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కడియపులంక సొసైటీ అధ్యక్షులు గట్టి నరసయ్య, జనసేన పార్టీ నాయకులు పాతంశెట్టి రవి, అడబాల వీర్రాజు, ఆదిమూలం సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - మీ భద్రతే మా ప్రాధాన్యత తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఏపీ ఎస్ డి ఎం ఏ రెడ్ అలర్ట్ తూర్పు గోదావరి జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం వచ్చే అవకాశం ఉంది. అలాగే ఈదురుగాలులు (50%-%60 కి.మీ. వేగం) వీచే అవకాశం కూడా ఉందని ఆమె హెచ్చరిక చేసారు. ప్రజలు ఇంట్లో ఉండాలి చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో నిలవవద్దు, విద్యుత్ ఉపకరణాలను డిస్కనెక్ట్ చేయండని విజ్ఞప్తి చేసారు. రైతులు ఉరుములు, మెరుపుల సమయంలో రైతులు పొలాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలి. వదులుగా ఉన్న వస్తువులు భద్రపరచండి. అన్ని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలకు సోమవారం మంగళవారం స్కూల్స్ కు సెలవు గా ప్రభుత్వం నిర్ణించింది. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఈ వారం రద్దు చేసినట్లు ప్రజలు గ్రహించాలన్నారు.

## ముంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తమైన అధికార యంత్రాంగం

ప్రజాభూమి.ప్రతినిధి.జగ్గంపేట.



ముంథా తుఫానువిలయంతో ఎటువంటి ముప్పురాబోతుందోఅని అధికారులు అప్రమత్తమయ్యారు. ఏలేరునదికి ఇరువైపులా జగ్గంపేటనియోజకవర్గంకిచెందిన జగ్గంపేట, కిర్లంపూడి మండలాల సస్యశ్యామల పంటభూములు అత్యధికంగావున్నాయి. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో కిర్లంపూడి మండలంలో పలు చోట్ల ఏలేరు కాలువ డామేజ్ అయిన ప్రదేశాలను, ముక్కోలు రెగ్యులేటర్ ను, రాజుపాలెం బ్రిడ్జి పరిస్థితిని ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబుతో కలిసి పరిశీలించిన పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి పలు చెక్ డాములు, బ్రిడ్జిలను పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకుంటూ తీసుకోవాలని జాగ్రత్తలను ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబుకు తెలియజేస్తున్నారు. అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జె చిరంజీవి, ఎంపీడీవో బి హరికృష్ణ, ఏవో ఎన్ సుధా మాధురి, ఏఈవో ఆకుల సురేష్ తదితర అధికారులతో పాటు ముక్కోలు సర్పంచ్ జ్యోతుల రాంబాబు, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ పాల్గొన్నారు.

## ఘనంగా డా ,శ్రీకాంత్ పుట్టినరోజు వేడుకలు జిల్లా సెక్రెటరీ పొగాకు శ్రీను

అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి

నియోజకవర్గ కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా ఎస్ యానం చెందిన వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రెటరీ పొగాకు శ్రీను ఆధ్వర్యంలో భట్నవిల్లి లోని అయన స్వగృహం వద్ద ఘనంగా డాక్టర్ శ్రీకాంత్ కు శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,




## సురక్షితంగా ఉండండి- అప్రమత్తతే మన భద్రత

**మొంథా తుఫానుతో.. రెడ్ అలర్ట్.**

**అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులు. అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశాలు.**

**కలెక్టర్ ,ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయా ల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.**

రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.



బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజలకు సూచించారు. భారత వాతావరణ శాఖ సూచనల మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల క్షేమం కోసం ఈనెల 28,29 తేదీల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారని, తుఫాను ప్రభావాన్ని బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తీర ప్రాంతాల్లో తుఫాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్లతోనూ, కృష్ణా జిల్లా కలెక్టర్ తోనూ మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రభుత్వం అన్ని జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. ముఖ్యంగా తీర ప్రాంతాలైన కృష్ణా, గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలు ప్రజలు మరింత అప్రమత్తతో ఉండాలని కోరారు. తుఫాను 28 రాత్రి కృష్ణా - విశాఖపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరం తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది అన్నారు. తుఫాను రాకముందే గరిష్ట గాలి వేగం 90-110 కిమీ వరకు ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు బయటకు రాకుండా సురక్షితంగా ఉండాలన్నారు. తీరప్రాంత గ్రామాలు, మత్స్యకారులు, పర్యాటకులు తక్షణం అప్రమత్తం కావాలని కోరారు. బోట్లను హార్బర్‌లో నిలిపివేయాలని, అన్ని రక్షణ సామాగ్రిని సిద్ధంగా ఉంచాలని (లైఫ్ జాకెట్లు, రెస్క్యూ వస్తువులు) అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. తీరప్రాంత గ్రామాల ప్రజలును, అతి ప్రమాదాకరమైన ప్రాంతాలు నుంచి సురక్షితమైన ప్రాంతాలకు, తుఫాన్ షెల్టర్లకు ముందుగానే తరలించే చర్యలు చేపట్టామని ఈ సందర్భంగా వెల్లడించారు. స్థానిక అధికారులు, లైఫ్‌గార్డులు, పోలీసుల సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. విద్యుత్, సంచార నెట్‌వర్క్ సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

ముఖ్యం గా పిల్లలు, వృద్ధులు ప్రత్యేక శ్రద్ధతో ఉండాలన్నారు. రోడ్లు, జల మార్గాలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున ప్రయాణాలు వాయిదాలు వేసుకుంటే మంచిదని సూచించారు. తుఫాను కోసం ఇబ్బందులు ఉంటే ఆయా కంట్రోల్ రూమ్ లకు ఫోన్ చేసి సహాయం పొందా లని మంత్రి సుభాష్ ప్రజలకు తెలిపారు.

## 'మొంథా' తుపాను దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయండి

**ఫోన్ కాల్ ద్వారా జిల్లా కలెక్టర్ కు మంత్రి కందుల దుర్గేష్ సూచన**

**ఎర్రకాలువ ముంపు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, పంట నష్టపోకుండా రైతాంగానికి మార్గదర్శకత్వం అందించాలని మంత్రి దుర్గేష్ ఆదేశాలు జారీ**

రాజమహేంద్రవరం ప్రజా ప్రతినిధి



'మొంథా' తుఫానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా "మొంథా" తుఫాన్ పైప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ ఫోన్ కాల్ ద్వారా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి సూచించారు. తుఫాన్ ప్రభావం, తీవ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ మాధ్యమాల ద్వారా జిల్లా ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలని, నిత్యావసర వస్తువులకు, తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సహాయక చర్యలపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల ఎర్రకాలువ ముంపుకు పంట నష్టపోకుండా రైతాంగాన్ని అప్రమత్తం చేయాలని, ఎర్రకాలువ గట్లు తెగకుండా పటిష్ట పరిచేందుకు ముందస్తుగా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రోడ్లు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురికాకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.

## సీఎం తో చర్చించి అఖిల గాండ్ల తెలికుల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తా మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం ప్రజా భూమి ప్రతినిధి



సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి 17 లక్షల జనాభా కలిగిన అఖిల గాండ్ల తెలికుల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం మొరంపూడి బి.వి.ఆర్ శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్తీక వన మహోత్సవాలలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అఖిల గాండ్ల తెలికుల కులస్తుల విన్నపం మేరకు ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ విషయంలో సానుకూల నిర్ణయం వచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ కు నిధులు కేటాయించడం ద్వారా ఈ కులస్తులకు వడ్డీ లేని రుణాలు అందించి, యువతకు ఉపాధి మార్గాలు కల్పించేందుకు వీలు పడుతుందన్నారు. తాను విదేశీ పర్యటనకు వెళ్తున్నానని, వచ్చిన అనంతరం అఖిల గాండ్ల తెలికుల కులస్తుల కోరిక మేరకు వారి సమస్యలు విన్నవించుకునేలా సీఎం, డిప్యూటీ సీఎం లతో అపాయింట్మెంట్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తానని, ప్రత్యామ్నాయ జీవన విధానాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు రాజమండ్రి సమీపంలోని తెలికుల చెరువును వారికే చెందేలా శాసనమండలిలో ప్రస్తావించిన అంశాలను గుర్తు చేశారు. త్వరలోనే ఈ విషయంపై స్థానిక కమిషనర్, ప్రజా ప్రతినిధులు, ఇన్చార్జి మంత్రితో చర్చించి సానుకూల నిర్ణయం వచ్చేలా చర్యలు తీసుకుంటానన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అఖిల గాండ్ల తెలికుల కులస్తులు శాంతి కాముకులని పేర్కొన్నారు. ఘర్షణ వాతావరణంకి దూరంగా, శాంతియుత వాతావరణానికి దగ్గరగా నిలబడే కులాల్లో అఖిల గాండ్ల తెలికుల కులం అగ్రస్థానంలో నిలబడుతుందన్నారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటుచేసిన కార్తీక వన మహోత్సవంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. కోవిడ్ అనంతరం సహజ సిద్ధంగా తీసిన నూనెల ద్వారా ఆరోగ్యం మెరుగు పడుతుందన్న వైద్యుల సూచనల దృష్ట్యా పరిస్థితి కొంత అనుకూలంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో అఖిల గాండ్ల తెలికుల కులస్తులకు మంచి రోజులు రానున్నాయని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు అందించిన వినతి పత్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ స్వీకరించారు. అంతకుముందు వన మహోత్సవానికి విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ కు ఘన స్వాగతం లభించింది.

## తుఫాను కు అధికారులు సన్నద్ధతతో ఉండాలి కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

అమలాపురం, ప్రజా భూమి ప్రతినిధి.



"మొంథా "తుఫాను ప్రభా వం తో జిల్లాలో రానున్న 4 రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు 100 నుండి 120 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు లు వీస్తాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ నందు పాత్రికే యులు సమావేశం నిర్వ హించి మొంథా తుఫాన్ ప్రభావం, విపత్తును ఎదు ర్కొనేందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు గూర్చి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం ఈ నెల 27, 28, 29 తేదీలలో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈనెల 28 వ తేదీ అల్పపీడనం వాయుగుండంగా మారి సాయంత్రం కాకినాడ జోన్ నందు తీరాన్ని దాటే అవకాశ ము%శీ%దన్నారు. జిల్లా యంత్రం గాన్ని అప్రమత్తం చేసి క్షేత్రస్థాయి ఉద్యోగులకు విపత్తును ఎదుర్కొ నేందుకు విధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. సముద్రతీరం వెంబడి ఉన్న తుఫాన్ పునరావాస కేంద్రాలను సిబ్బందితో సిద్ధం చేసి భోజన మరియు వసతిని కల్పించేందుకు సమాయత్త పరిచామన్నారు. సముద్ర తీరం వెంబడి 34 ఆవాసాలలో సుమారు 6000 మంది ప్రజానీకం ఉందని వారిని తుపాను హెచ్చరికలకు అనుగు ణంగా తరలించేందుకు కార్యా చరణ సిద్ధం చేశామన్నారు. తరలింపు ప్రణాళికకు కూడా మానవ వనరులు, పడవలను సిద్ధం చేసినట్లు తెలిపారు. రాబోయే 4 రోజులు అనవసర ప్రయాణాలు వాయిదా వేసుకోవా లని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆయన స్పష్టం చేశారు. రాబోయే 15 రోజులలో ప్రసవ తేదీలు ఉన్న గర్భిణీలను వైద్యులు గుర్తించి సమీప పీహెచ్సీ సిహెచ్ కేంద్రాలలోని బర్త్ వెయిటింగ్ హాల్సు సురక్షిత ఆసుపత్రి ప్రసవాల నిర్వహణ నిమిత్తం తరలించడం జరిగిందన్నారు. జిల్లా వ్యా ప్తంగా 428 మందినీ గర్భిణీ లను గుర్తించి తరలించడం జరిగిందన్నారు. జిల్లాలో90 కిలో మీటర్ల మేర తీర ప్రాంతం ఉందని మూడు కిలోమీట ర్లకు ఒక ఇన్చార్జ్ సిబ్బందిని నియమించి హెచ్చరికలకు అనుగుణంగా మెరైన్ పోలీస్ సమన్వయంతో సహాయక చర్యలు నిమిత్తం చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు. బీచ్ ప్రాంతంలో ఎవరు సంచరించరాదన్నారు. సముద్రంపై చేపల వేటకు వెళ్లిన మత్స్యకారు లను తీరానికి రప్పించడం జరిగిందని, పడవలను కూడా ఫిష్ లాండింగ్ కేంద్రాల నందు మత్స్యశాఖ ఆధ్వర్యంలో భద్రపరిచినట్లు వెల్లడించారు. జిల్లా కేంద్రం మరియు డివిజన్, మండల కేంద్రాలలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో 08856బి 293104 నెంబర్లో సంప్రదించి సహా యక చర్యలు పొందవచ్చునన్నారు. జిల్లాలో తుఫాను సహాయక చర్యలు నిమిత్తం ఒక ఎన్డిఆర్ఎఫ్ బృందం ఉందని మరో ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం రానున్నదన్నారు. మొంథా తుఫానును తేలికగా తీసుకోరాదని, మరింత తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరి కల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నా రు. పోలీసు, రెవెన్యు, అగ్ని మాపక శాఖ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి తదితర అనుబంధ శాఖలు సమన్వయము చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నా రు. వరి పంట కోత దశకు వచ్చినందున కాలు వలలో నీటి ప్రవాహాన్ని మూడు రోజులపాటు తుఫాను నేప థ్యంలో పంటలు ముంపు బారిన పడకుండా నిలుపుదల చేసినట్లు తెలిపారు. అదేవిధంగా డ్రైనేజీ లు పూర్తిగా ఓపెన్ చేసి మురికి నీరు పారేలా చర్యలు తీసుకు న్నామన్నారు. తీరప్రాంతాల్లోని సిగ్నల్ అంతరాయం కలగకుండా సెల్ టవర్ల వద్ద జనరేటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## వైయస్సార్ దూడల పణిని అభినందించిన బైరెడ్డి సిద్దార్థ రెడ్డి



అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి

అమలాపురం వచ్చిన బైరెడ్డి సిద్దార్ధరెడ్డి తన మిత్రుడు వైస్సార్సీపీ అమలాపురం నియోజకవర్గ యువజన అధ్యక్షులు దూడలఫణి ఇంటికి వెళ్లారు. ఫణి యువజన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్బంగా అభినందించి పార్టీ బలోపేతానికి కృషిచెయ్యాలని కోరారు. మీపై నమ్మకంతో పార్టీ ఈ పదవులు ఇచ్చిందని, దీనిని పదవి గా కాకుండా బాధ్యతగా తీసుకొని పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ను, 2029 ఎన్నికలలోను పార్టీ గెలుపుకు కృషిచేయాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో అమలాపురం వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ గా ఆలయ అభివృద్ధికి ఫణి దంపతులు చేసిన కృషిని ప్రత్యేకంగా అభినందించారు.

## గంటా సత్యనారాయణ 6వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కుటుంబ సభ్యులు



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం లంపకలోవలో మాజీ సొసైటీ అధ్యక్షుడు గొంతిన సురేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ గంటా సత్యనారాయణ 6 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులు,అభిమానులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంపకలోవ సర్పంచిగా 2 పర్యాయాలు,లంపకలోవ సొసైటీ అధ్యక్షుడిగా 3 పర్యాయాలు పనిచేసి గ్రామ అభివృద్ధికి,రైతుల అభివృద్ధికి ఎనలేని కృషిచేసి,ప్రజా నాయకుడిగా పేరుపొంది,ఉత్తమ సేవలు అందించిన దివంగత నేత గంటా సత్యనారాయణ సేవలను ఈ సందర్బంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దివంగత నేత గంటా సత్యనారాయణ కుటుంబ సభ్యులు గంటా మహాలక్ష్మిరావు,గంటా రాంబాబు, గంటా శ్రీను,గంటా గంగబాబుతో పాటు పలువురు అభిమానులు పాల్గొని ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించి స్మరించుకున్నారు.

## కూటమి ప్రభుత్వంమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడం పై నిరసన వ్యక్తం చేసిన వైసీపీ శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ బాలాజీ చౌక్ సెంటర్ వద్ద నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు సూచనలతోపార్టీ పట్టణ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ నిరసిస్తూ ఆదివారం నిరసనకార్యక్రమం చేసారు. స్థానిక బాలాజీ చౌక్ వద్ద చేపట్టిన ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టర్లను ప్రదర్శించారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపాలి అంటూ వాల్ పోస్టర్లతో చూపిస్తూ నినాదాలు చేపట్టారు. పిపిపి విధానం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవిందు,సుంకర రాంబాబు,సామంతుల సూర్య కుమార్,జువ్విన వీరాజు,వాగు బలరాం, అలమండ నాగేంద్ర, లోగీసు శేఖర్, దత్తి రాజా, నాగేశ్వరరావు, గొడుగు నాగేంద్ర, రాచర్ల రమేష్, పలువురు వైసీపీ ముఖ్య నేతలు హాజరయ్యారు.



# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 9

**సోమవారం 27 ,అక్టోబర్ 2025**


## ప్రముఖ సీనియర్ డాక్టర్ వయ్యాల.రమణారెడ్డిని పరామర్శించిన ఎక్స్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్**



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని వయ్యాల.కాంతమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా ఆకస్మిక మృతి చెందారు. డాక్టర్ రమణారెడ్డిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు.తారక శ్రీనివాసులు, లక్కమనేని.కృష్ణ, కొల్లూరు.హరి నాయుడు, కంట.ఉదయ్ కుమార్, పటాన్.ఫరీద్, శ్రీవారి.సురేష్, జీవికే రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఛలో హైదరాబాద్! కరపత్రాల ఆవిష్కరణ

**జైహెూ 3వ జాతీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండని పిలుపు**

**మద్దతు తెలిపిన హిందూ, ముస్లిం సోదరులు**

**ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్**




చరిత్ర నిర్మాణంలో భాగం కండి..!ప్రజల ఐక్యతని చాటి చెప్పండి..!దేశం పిలుపుని అందుకోండి..!మతోన్మాదులన్నీ దేశం తరిమేద్దాం..రండి..! అంటూ చలో హైదరాబాద్ నవంబర్ 8న ఉదయం 9 గంటలకు జైభారత్ కేంద్ర కార్యాలయం ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ భవనం నుంచి సమైక్యత ప్రదర్శన మరియు జైహెూ 3వ సమ్మేళనం. 8, 9 నవంబర్ 2025, ఎల్బీ నగర్ హైదరాబాద్ లో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అంటూ తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తిలో గాంధీ భోమ్మ వద్ద జై హెూ కరపత్రాలను ఆవిష్కరించారు. జై భారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి యోధ లోకనాథ్, గీత ప్రవచన కారుడు సాయి మొగల్ అక్బర్ భాషా, దర్గా నిర్వాహకులుదర్గా సయ్యద్ బాబా ఫరీద్, ప్రముఖ న్యాయవాది గుమ్మల్ల రాజేశ్వరరావు. దర్గా ఉరుసు కమిటీ సభ్యులు ఓరుగంటి నాగేశ్వరరావు, దర్గా ఉరుసు కమిటీ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, దర్గా ఉరుసు కమిటీ సభ్యులు, జై భారత్ కార్యకర్తలు ఖదిజ్ఞాసి, శ్యాంసుందర్, కుమార్, రజిని, లక్ష్మణ్, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు...

## బోర్డులో ఒక రేటు..భక్తుల నుండి తీసుకునేది మరో రేటు

**శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో సెల్ ఫోన్ కౌంటర్ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న వైనం**

**భక్తులు ప్రశ్నిస్తే అది అంతే అంటున్న సిబ్బంది**

**ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్**




తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి శివాలయంలో భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న వైనం. బ్యాగ్, కెమెరా, సెల్ ఫోన్ లు కు సూచిక బోర్డులో ఒక్కొక్క దానికి ఒక్కొక్క రేటు నిర్ణయించి బోర్డు కూడా ఏర్పాటు చేసి ఉన్నారు. ఏమాత్రం భయం లేకుండా డబుల్ రేట్లతో భక్తుల నుండి ముక్కు పిండి నిలువున వసూలు చేస్తున్నారు.దేవుడు దర్శనానికి వచ్చాం వాళ్లతో గొడవలు ఎందుకని అడిగింది ఇచ్చి కొంత మంది భక్తులు వెళ్లిపోతున్నారు. వారిని ఎవరైనా ఎదురుగా బోర్డులో ఇంత రేటు వేశారు. మీరు తీసుకునేది ఎక్కువగా తీసుకుంటున్నారు. స్లిప్పుల్లో కూడా ఆ రేట్ లేదని ప్రశ్నిస్తే వారి వద్ద తక్కువ తీసుకుంటున్నారు. భక్తులు ఎంత మోసపోతున్న అధికారులకు ఏమి పట్టనట్లు వ్యవహరించడం పై సర్వత్ర విమర్శలు ఉన్నాయి. ముక్కంటీశ్వరుడే చూసుకోవాలని భక్తులు వాపోతున్నారు. ప్రస్తుతం కార్తీక మాసం నడుస్తోంది. భక్తులు కూడా శివాలయానికి అధికంగా విచ్చేస్తున్నారు. భక్తులను కౌంటర్లో నిలువు దోపిడీ చేస్తున్న వారి పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే అంటున్న భక్తులు...



## పోలీస్ అమరవీరుల త్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం

**విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ, ఆయుధాల పై అవగాహన**

**పోలీసు వ్యవస్థ ప్రజల భద్రత కోసం 24 గంటలూ కృషి చేస్తుంది**

**జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**

**ప్రజాభూమి – తిరుపతి ప్రతినిధి నెరవిభాగం**



పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ ఆయుధాల అవగాహన ప్రదర్శన ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ప్రారంభించారు.ఎస్పీ మాట్లాడుతూ..పోలీసు శాఖలో ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలు, భద్రతా పరికరాలు, కమ్యూనికేషన్ సిస్టమ్స్, ఫోరెన్సిక్ సామగ్రి వంటివి ఎలా పని చేస్తాయి. ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, 9ఎమ్ఎం పిస్టల్ వంటి ఆయుధాలు, డ్రోన్ పరికరాలు, బులెట్ ప్రూఫ్ జాకెట్లు, కమ్యూనికేషన్ సిస్టమ్స్, ఫోరెన్సిక్ సామగ్రి, స్నిఫర్ డాగ్ తదితర పరికరాలు ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో ఉ ప యో గి స్తా రో విద్యార్థులకు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం యువతలో పోలీస్ వ్యవస్థ పై అవగాహన, విశ్వాసం పెంపొందించడం. పోలీసు వ్యవస్థ ప్రజల భద్రత కోసం 24 గంటలూ కృషి చేస్తుంది. ప్రతి పౌరుడు కూడా చట్టానికి సహకరించాలనే బాధ్యతతో ముందుకు రావాలి. సమాజంలో శాంతి భద్రతల కోసం పోలీసులు, ప్రజలు కలిసి పని చేయాలి అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు పరిపాలన విభాగం,రవి మనోహర్ ఆచారి శాంతి భద్రతలు, శ్రీనివాస్ రావు సాయుధ దళం, డీఎస్పీలు స్పెషల్ బ్రాంచ్ వెంకట్ నారాయణ, భక్తవత్సలం తిరుపతి, చంద్రశేఖర్ సాయుధ దళం తదితరులు, ఆర్ఐలు, పోలీస్ సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు...



## తుఫాన్ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**

**ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్**



తుఫాన్ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.ఆదివారం సాయంత్రం గూడూరు డివిజన్,వాకాడు మండలం, బాలిరెడ్డి పాలెం వద్ద గతంలో దెబ్బతిన్న కట్ట మరమ్మతు పనులను పరిశీలించిన అలంకారం పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,బంగాళాఖాతం లో ఏర్పడిన తుఫాన్ ప్రస్తుతం కాకినాడ%–%విశాఖపట్నం తీరానికి దాదాపు 900 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. ఈ తుఫాన్ రానున్న రెండు రోజులలో ఉత్తర%–%పశ్చిమ దిశగా కదిలి, కాకినాడ సమీప తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపిందన్నారు.ఈ తుఫాన్ ప్రభావం కారణంగా ఈనెల 27, 28, 29 అక్టోబర్ తేదీలలో ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత జిల్లాలు అంతటా భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.భూమిని తాకే సమయంలో తుఫాన్ గాలి వేగం 90%–%100 కి.మీ/గం వరకు ఉండవచ్చన్నారు. తిరుపతి జిల్లాలోని కొన్నిమండలాల్లో 60%–%70 కి.మీ/గం వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం నుంచి 29వ తేదీ వరకు వీలైనంతవరకు జిల్లా లోని ప్రజలు ఇంట్లోనే ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.వర్షాల సమయంలో కాల్వలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లరాదని సూచించారు. జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లు లేదా భవనాల్లో నివసించే వారు ముందుగానే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, ఇంజనీరింగ్ శాఖలు అన్నీ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.తుఫాన్ కారణంగా ఎక్కడైనా చెట్లు, విద్యుత్ తీగలు లేదా ఇళ్లపై నష్టం జరిగితే వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.ప్రజల ప్రాణ%–%ఆస్తి రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశలో జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉందన్నారు. జిల్లాలో నాయుడుపేట, శ్రీకాళహస్తిలో ఎస్డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని, అలాగే మరో బృందాన్ని కూడా గూడూరులో ఉంచడం జరుగుతుందన్నారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.ప్రజలందరూ ప్రభుత్వ సూచనలు పాటించి,అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఇంఛార్జి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి, ఇరిగేషన్ ఎస్సీ రాధాకృష్ణమూర్తి ,గూడూరు,వాకడు మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాగి వాహనం నడిపితే 10 వేలు జరిమానా తప్పదు

**దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్**

**ప్రజభూమిప్రతినిది – దొరవారిసత్రం**



దొరవారిసత్రం మండల పరిధిలో నేలపట్టు రోడ్డు నందు రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో ఎస్సై అజయ్ కుమార్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. అందులో భాగంగా పలు వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ తాగి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేధు అని ముఖ్యంగా హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారికి పదివేల వరకు జరిమానా విధించబడుతుంది అని ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలు నడపరాదని ఈ సందర్భంగా ఆయన ఉద్ఘాటించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ఏదైనా ప్రమాదాలు జరిగితే మీ కుటుంబాలు రోడ్డున పడతాయని అది గుర్తుపెట్టుకుని ప్రతి ఒక్క వాహనదారుడు చట్టాలు అతిక్రమించకుండా వాహన చట్టాలు లోబడి మలుచుకోవాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా మండల పరిధిలో ప్రయాణికులు తీసుకుని వెళ్ళే ఆటోలు సరైన పత్రాలు లేకుండా నియమ నిబంధనలు పాటించుకుంటా మద్యం తాగి ఆటోలో నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో దొరుకుతున్నారని ప్యాసింజర్ ఆటో నడిపే వ్యక్తులు మీతో పాటు పలువురు ప్యాసింజర్ల కుటుంబాలు భవిష్యత్తు మీ చేతిలో ఉంది కనుక కచ్చితంగా ప్రతి ఆటోవాలా సరైన పత్రాలు కలిగి ప్రయాణికులను ఎక్కించుకొని ఆటో నడిపే మద్యం తాకకుండా ఆటోలు నడపాలని తెలిపారు. అలాకాకుండా ప్రయాణికులు ఉన్న ఆటో డ్రైవర్ లు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు దొరికితే సదరు ఆటోను సీజ్ చేసి చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## గుంటలు మిట్టలుగా మారిన రహదారి

**ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు**



తిరుచానూరు పాడిపేట మధ్య ప్రధాన రహదారి గుండా విస్తృతంగా ఏర్పడిన గుంటలు, మిట్టలు వాహనదారులకు పెద్ద ఇబ్బందులను కలిగిస్తున్నాయి. స్థానికులు ఈ రహదారిని ఉపయోగిస్తున్న ప్రయాణికులు, బస్సులు, లారీలు, ఆటో డ్రైవర్స్ ఇప్పటికే గత వారం నుంచి 10 రోజులుగా సమస్యను అధికారులు పట్టించుకోలేదని ఫిర్యాదు చేస్తున్నారు. వాహనాలు మెల్లగా నడవడం వల్ల ట్రాఫిక్ కి అడ్డంకులు ఏర్పడుతున్నాయి. స్థానిక ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రముఖ మార్గాలు త్వరితమే మరమ్మత్తు చేయాలని స్థానికులు, వాహనదారులు, కోరుకుంటున్నారు. ఈ రహదారి ముళ్ళపూడి, పాడిపేట, కొత్తూరు, గంగనగుంట, వేమూరు, హౌసింగ్ కాలనీ, బ్రాహ్మణ పట్టు, మధ్య ముఖ్యమైన మార్గం కావడంతో సమస్యని పరిష్కరించడం ఆలస్యం చేయకూడదు అని స్థానికులు స్పష్టం చేశారు.

## స్వర్ణముఖి బ్యారేజీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు**



తిరుపతి జిల్లా వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీలోకి వస్తున్న ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో తదితర వివరాలను ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. మొంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం వద్ద గతంలో దెబ్బతిన్న కట్ట మరమ్మతు పనులను కలెక్టర్ పరిశీలించారు. త్వరితగతిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఇంఛార్జి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి, గూడూరు, వాకాడు మండల అధికారులు పాల్గొన్నారు...

## ఘనంగా టిడిపి యువ నాయకుడు కోప్పేడు కిరణ్ జన్మదిన వేడుకలు

**38వ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న కిరణ్ కుమార్**

**ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం**



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కెవిబి పురం మండలం కలత్తూరు గ్రామం టిడిపి యువ నాయకుడు కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలను కెవిబిపురం మండలం కలత్తూరు గ్రామం లో ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కలత్తూరు గ్రామంలో బ్యానర్లతో నింపి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దయాకర్ యాదవ్, గుణ యాదవ్, సోము నాయుడు, వినీత్ రెడ్డి, కిరణ్ యాదవ్, స్టాలిన్ రెడ్డి, దీపు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం

**52వ డివిజన్ లో ఈ ఒక్క రోజే వేలాదిగా పాల్గొని స్వచ్ఛందంగా సంతకాలు చేయడం విశేషం**

**రచ్చ బండ కార్యక్రమం ద్వారా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

**ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు నగరం**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రజలకు చేరువ చేసేలా నెల్లూరు 52వ డివిజన్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో డివిజన్ కో – ఆర్డినేటర్ కందుకూరి రమేష్ తో కలిసి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రజలకు వివరించి సంతకాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ఒకటిన్నర సంవత్సరంలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకుందని అన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే అందుకు కారమన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి 17 నూతన ప్రభుత్వ మెడికల్ కళాశాలను తీసుకువచ్చారని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఈ రోజు వాటన్నింటినీ తన ఎమ్మెల్యేలు, మంత్రులు ఇలా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తూ.. ప్రభుత్వ సొమ్మును దోచిపెడుతున్నాడని మండిపడ్డారు.చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని జగన్మోహన్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించి కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అందులో భాగంగా నెల్లూరు నగర నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా నెల్లూరు నగర నియోజకవర్గంలో 60 వేల నుంచి లక్ష సంతకాల వరకు సేకరించి ప్రజా ఆకాంక్షను ప్రభుత్వానికి వినపడేలా చేస్తామన్నారు. 52వ డివిజన్ లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం పట్ల డివిజన్లో ప్రజలు స్పందిస్తున్న తీరు చూస్తుంటే మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ వలన ప్రజలకు జరిగే నష్టం ప్రతి ఒక్కరికి అర్థం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికి చంద్రశేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## పాలకమండలి సభ్యురాలు శైలజకు అభినందనలు

**ప్రమాణ స్వీకారం మహెూత్సవంలో ఓజిలి టిడిపి నేతలు**

**ప్రజాభూమి ప్రతినిధి ఓజిలి**



తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి సభ్యురాలిగా నియమితులైన ఓజిలి టీడీపీ సీనియర్ నేత వల్లూరు సూర్యప్రకాశరావు కుమార్తె చాగణం శైలజ ఆదివారం అతిరథమహారథుల సమక్షంలో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. మహెూత్సవంలో ఓజిలి చెందిన టీడీపీ నేతలు పాల్గొని ఆమెకు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దేవాలయ అభివృద్ధికి కృషిచేసి భక్తులకు అమ్మవారి దర్శనాన్ని సులభతరం చేసే నిర్ణయాలతో మంచి పేరు తెచ్చుకోవాలని ఆమెను కోరినట్లు వారు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలంటూ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఓజిలి టీడీపీ మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు, ఓజిలి యువ నాయకులు కంకణాల ప్రసాద్ నాయుడు, వల్లూరు మురళీధర్ రావు, తిరుపతి టిడిపి పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య, ఏఎంసీ డైరెక్టర్ కోటీ, కార్తీక్ రాజు, అల్లా బక్షు, సూరి రెడ్డి, జయచంద్రారెడ్డి అట్ల మల్లిఖార్జున్, పెంచలయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణముఖి నదిని పరిశీలించిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి రూరల్**



తిరుపతి రూరల్ మండలం పరిధిలోని దుర్గ సముద్రం గ్రామం వద్ద స్వర్ణముఖి నది స్థితిపై సమీక్షలి. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఉద్ధృతంగా ప్రవహిస్తున్న స్వర్ణముఖి నది.తుడా ఛైర్మన్‌ను కలిసి పలు అభ్యర్థనలు చేసిన గ్రామస్తులు,లి దుర్గ సముద్రం నుంచి చిగురువాడ దక్షిణపు కండ్రిగ వరకు చెక్ డ్యాం ఏర్పాటుకు గ్రామస్తుల వినతులను శ్రద్ధగా విని తగిన చర్యలు తీసుకుంటామని హామీ.రానున్న 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారుఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారుద.

## చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి విద్యార్థి విభాగం నేతల అభినందల వెల్లువ..!

**విద్యార్థి సంఘం ముఖ్య నేతలతో మోహిత్ రెడ్డి సమావేశం**

**కోటి సంతకాల సేకరణను బాధ్యతగా తీసుకోవాలని సూచన**

**ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌లను నియమించారు. జోన్–4 కింద ప్రకాశం, ఎస్‌పీఎస్ నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిని నియమించారు. ఆ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడటంతో పలువురు పార్టీ నేతలు, విద్యార్థి విభాగం నేతలు పెద్ద ఎత్తున చెవిరెడ్డి నివాసంకు చేరుకుని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డితో పాటు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలను శాలువలు, గజమాలలతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన విద్యార్థి విభాగం నేతలతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేఖిస్తూ చేపట్టాల్సిన కోటి సంతకాల సేకరణ ను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. చంద్రగిరి నియోజకవర్గంలో పార్టీ నేతలతో కలసి విద్యార్థి సంఘం నేతలు ప్రతి గ్రామంలో సంతకాల సేకరణ పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి సంఘం నేతలు పాల్గొన్నారు.

## నవంబర్ 5వ తేదీన యోగుల పర్వతంపై కార్తీక దీపం

**ప్రజాభూమి ప్రతినిధి రామచంద్రపురం**



కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ ఐదువ తేదీన సాయంత్రం 6 గంటలకు యోగుల పర్వతంపై కార్తీక దీపం వెలిగిస్తున్నట్లు ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామి తెలిపారు. ఆదివారం కార్తీకదీపం అవసరమైన పూజా సామాగ్రిని పర్వతం పైకి తీసుకెళ్లారు.

రామచంద్రపురం మండలంలోని యోగుల పర్వతంపై నవంబర్ ఐదవ తారీకు సాయంత్రం 6 గంటలకు కార్తీకదీపం వెలిగిస్తున్నట్లు ప్రతాప్ స్వామి తెలిపారు. తిరుపతి చంద్రగిరి శ్రీకాళహస్తి, నగరి, చంద్రగిరి ప్రాంతాలకు సంబంధించి 30 కిలోమీటర్ల కనిపించేలా కార్తీకదీపం ఉంటుందన్నారు. ఈ కార్తీకదీపం లో 1503 కేజీల ఆవు నెయ్యి, 2వేల మీటర్ల ఒత్తి వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం కార్తీకదీపం కొరకు ఆవు నెయ్యి వత్తి పూజ సామాగ్రిని భక్తులు భక్తి శ్రద్ధలతో యోగుల పర్వతం పైకి తీసుకొని వెళ్లారు. నవంబర్ 5వ తేదీ ఉదయం నుంచి మహాగణపతికి, జ్ఞాన సుబ్రహ్మణ్యం స్వామికి, మహా శివలింగానికి ప్రత్యేక పూజలు అభిషేకాలు సాయంత్రం వరకు జరుగుతాయున్నారు. కార్తీకదీపం కి వచ్చే భక్తులకు నిరంతరం యోగుల పర్వతం అన్నదాన వితరణ జరుగుతుందన్నారు



# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 10

సోమవారం 27 ,అక్టోబర్ 2025


## కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కంట్రోల్ రూమ్ లోని అధికారులు జిల్లాలోని అధికారులను అప్రమత్తం చేస్తూ పరిస్థితులను అధిగమించాలి**

**ముంపుకు గురయ్యే ప్రాంతాలను ముందుగా గుర్తించి పునరావాస కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**తిరుపతి కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 0877-2236007 ను సంప్రదించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**



**ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్**

"మొంథా" తుఫాను ప్రభావంతో జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఆదివారం ఉదయం తిరుపతికలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేసి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్టీసీ, మెడికల్ పోలీస్,అగ్నిమాపక శాఖ, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులతో తుఫాను సందర్భంగా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "మొంథా" తుఫానును తేలికగా తీసుకోరాదని, ఈ నెల 27,28,29 తేదీలలో ఇది మరింత తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను సందర్భంగా ఎప్పటికప్పుడు తలెత్తే పరిస్థితులపై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఏ పి ఎస్ డి సి ఎల్ కు సంబంధించి విద్యుత్ స్థంబాలు, తదితర పరికరాలను ముందుగానే సమకూర్చుకొని, విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. ఆ శాఖకు సంబందించిన సిబ్బంది అందరు వారి వారి ప్రాంతాలలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బందిని నియమించుకొని ఎప్పటికప్పుడు మేజర్ ప్రాజెక్ట్స్, మైనర్ ప్రాజెక్ట్స్, కెనాల్స్ ను తరచుగా నీటి మట్టాలను పరిశీలిస్తూ తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్, ఆర్అండ్ బి , పంచాయతీ రాజ్ శాఖల అధికారులను ఆదేశించారు. ఆర్ డబ్ల్యుఎస్ అధికారులు వర్షాభావ ప్రాంతాలలో సురక్షిత నీటిని అందించేలా త్రాగునీటి ట్యాంకర్ల ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వర్షాల కారణంగా అన్ని రకాల అత్యవసర మందులను ముందుగా సిద్దం చేసుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్ లోని రెవెన్యూ అధికారులు అన్ని శాఖలతో సమన్వయము చేసుకోవాలన్నారు. "మొంథా" తుఫానును ఎదుర్కునేందుకు అన్ని రకాల సహాయక చర్యలు తీసుకునేందుకు, జిల్లాలోని ఆర్ డిఓ లు, తహసీల్దార్ లు, ఇతర లైన్ డిపార్టుమెంట్లు సమన్వయము చేసుకోవాలన్నారు.అలాగే ముందస్తుగా జేసిబిలు, క్రేన్ లు,తదితర సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సులు సాధారణంగా ప్రయాణించేప్రాంతంలో కాజ్ వే లు ,ఇతర లోతట్టుగా వున్న బ్రిడ్జ్ లపై నీళ్లు పొంగి ప్రవహిస్తున్నపుడు ప్రత్యామ్నాయ మార్గాలలో సురక్షితంగా ప్రయాణికులను చేరవేసేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ నరసింహులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలము,పట్టా ఉన్నవారుఆన్-లైన్ లో ధర ఖాస్తు చేసుకోండి

**ఎమ్మెల్యే పులివర్తి నాని**




**ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి**

చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఇంటి స్థలము మరియు పట్టా ఉన్నవారుఆన్ లైన్ లో ధరఖాస్తుచేసుకోవాలని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో, ఆవాస్ ప్లస్ సర్వే ద్వారా ఇంటి స్థలము మరియు పట్టా ఉన్నవారికి అనగా (పొసిషన్ సర్టిఫికెట్, రిజిస్టర్ పట్టా లేదా గవర్నమెంట్ పట్టా) ఉన్నవారికి,ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ పథకం క్రింద చంద్రగిరి నియోజకవర్గంలోని మండలాలలో ఉన్న పంచాయతీలకు సంబంధించి, ఎవరైతే ఇంటి మంజూరుకు అర్హులైన వారు ఉంటారో, వారందరూ సంబంధిత గ్రామ సచివాలయంలో, నవంబర్ 5వ తేదీ లోపూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇవ్వడం జరిగింది.మీ గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా మీరు మీ వివరాలను ఆవాస్ యాప్ లో పొందుపరచాల్సి ఉంటుంది. అందుకు గాను మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ సహాయ సహకారాలు అందిస్తారు.చంద్రగిరి నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు మీ మండలాలలో, గ్రామాలలో, గ్రామాలలో ఈ యొక్క సమాచారాన్ని అర్హులైన లబ్ధిదారులందరికి తెలియజేసి నవంబర్ 5 వ తేదీ లోపల నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## వరద బాధిత ముంపు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

**ప్రజాభూమి ప్రతినిధి – కోట**



తిరుపతి జిల్లా కోట మండలంలోని వరద బాధిత ముంపు ప్రాంతాలను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పరిశీలించారు. మొంథా అల్పపీడన ప్రభావం కారణంగా జిల్లాలో పర్యటనలో భాగంగా కోట మండలంలో ముంపు ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని అన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు ఈ నెల 27, 28, 29, తేదీలలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ద్వైవాడిబ్బ గ్రామాన్ని ఆయన పరిశీలించారు. రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు కారణంగా గ్రామంలో వరద ఉధృతి పెరిగితే సుమారు 18 గ్రామాలు నీట మునిగే అవకాశాలు ఉన్నాయని గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు చిల్లకూరు దశరథరామిరెడ్డి, గ్రామస్తులు దుప్పూరు రమణారెడ్డి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు కు తెలియజేశారు. వరద ఉధృతి పెరిగి గ్రామంలోనీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు జరిగిన తమ దృష్టికి తీసుకువస్తే ముందస్తు చర్యగా గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేస్తామని గ్రామస్తులను ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని గ్రామస్తులకు జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.

## చిన్నరామాపురంలో ఏనుగుల గుంపు హల్ చల్..!

**ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి**



చంద్రగిరి మండల పరిధిలోని చిన్న రామాపురంలో ఆదివారంతెల్లవారుజామునే గ్రామంలోకి 9 ఏనుగుల మందహల్ చల్ నిర్వహించాయి.గ్రామస్తులు భయంతో తలుపులు మూసుకొనివణికిపోయారు.అప్రమత్తమైన అధికారులు, గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని వాట్సాప్ లోసందేశాలుపంపారు.ఏనుగులను అడవుల్లోకి తరలించేందుకు తీవ్ర ప్రయత్నాలుచేశారు.ఈ విషయమైతిరుపతి జిల్లా పోలీసు శాఖ జిల్లా ఎస్పీ మరియు చంద్రగిరి సబ్ డివిజన్ డీఎస్పీ ఆదేశాల మేరకు చంద్రగిరి ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు కలిసి, చంద్రగిరి మండలంలోని చిన్నరామాపురం, భీమవరం, బి కొంగర వారిపల్లి, మరియు చుట్టు గ్రామాలలో ఏనుగుల గుంపును అడవి ప్రాంతం నుండి గ్రామాలలోకి వస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దండోరా వేయించారు.అదేవిధంగా ఏనుగులు సంచరిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీస్ మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి వెంటనే సమాచారము తెలియజేయవలెనని పోలీసులుతెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి పోలీస్ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఎఫ్ ఎస్ ఓ రమేష్ మరియు వారి సిబ్బందిపాల్గొన్నారు.

## పగడాల ప్రకాష్ భౌతికయానికి నివాళి అర్పించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి రూరల్**

తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం గ్రామానికి చెందిన పగడాల ప్రకాష్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం వైకుంఠ ప్రాప్తి పొందారు.ఆయన మరణ వార్త తెలుసుకున్న తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి పగడాల ప్రకాష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలియజేశారు.

## పోలియో రహిత ప్రపంచం కోసం సైకిల్ యాత్ర..!

**ప్రజాభూమిప్రతినిధి ,చంద్రగిరి**



ప్రపంచ పోలియో డే సందర్భంగాపోలియో రహిత ప్రపంచం కోసం సైకిల్ యాత్ర చేపట్టారు.పోలియో నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు రోటరీ క్లబ్ సభ్యులు బెంగళూరు నుండి తిరుపతివరకు సైకిల్ యాత్ర చేపట్టారు. ప్రపంచ పోలియో డే సందర్భంగా నిర్వహించిన ఈ యాత్రలో పదిమంది సైక్లిస్టులు పాల్గొన్నారు.వారుచంద్రగిరి కోట వద్ద ఆగి స్థానిక ప్రజలకు పోలియో నిర్మూలన ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా బెంగళూరు జిల్లారోటరీ క్లబ్ గవర్నర్ బి.ఆర్. శ్రీధర్ మాట్లాడుతూ భారత్ ఇప్పటికే 12 సంవత్సరాలుగా పోలియో రహిత దేశంగా నిలిచింది. అయితే ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ దేశాల్లో ఇంకా పోలియో కేసులు కొనసాగుతున్నాయి. ప్రపంచమంతా పోలియో రహితంగా మారడం రోటరీ యొక్క ప్రధాన లక్ష్యం అని తెలిపారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ తిరుపతి జిల్లా సెక్రటరీ మాగం హేమచంద్ర, ప్రెసిడెంట్ రాజేంద్ర శెట్టి, మాజీ అధ్యక్షుడు సోము రవికుమార్, సంకల్ప హాస్పిటల్ ప్రతినిధి సోమేశ్వర్ బండ్ల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి**

**లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్**



**ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్**

తిరుపతి జిల్లా గూడూరు పట్టణం టీడీపీ కార్యాలయం నందు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ..మొంథా తుఫాను ప్రభావం ఎక్కువ ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని దీని వలన మన ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు ఎక్కడైనా వర్షాల వలన ఇబ్బందులు కలిగిన స్థానిక నాయకులు అందుబాటులో ఉండి వారికి సహాయం అందించాలని అన్నారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు తక్షణం చర్యలు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు.

## టిడ్కో కాలనీ నివాసులకు పోలీసుల అవగాహన సదస్సు

**ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు రూరల్**



తిరుపతి జిల్లా గూడూరు రూరల్ పోలీస్ పరిధిలోని టిడ్కో హౌసింగ్ కాలనీల్లో నివసిస్తున్న ప్రజల భద్రత కోసం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ..టిడ్కో కాలనీ ప్రాంతంలో ఎవరికైనా ఇల్లు అద్దెకు ఇవ్వాలనుకుంటే అద్దెకు వచ్చే వారి పూర్తి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌కు తప్పనిసరిగా తెలియజేయాలని సూచించారు. ఎవరు ఎక్కడ నివసిస్తున్నారో ఎవరు ఇళ్లను అద్దెకు ఇచ్చారో సంబంధిత సమాచారం పోలీసులకు అందించడం ద్వారా అనుమానాస్పద వ్యక్తుల కదలికలను సులభంగా గుర్తించవచ్చని తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే స్టేషన్‌ను సంప్రదించాలని సూచిస్తూ..స్టేషన్ మొబైల్ నంబర్‌ను నివాసులకు అందించారు.

## పండ్లూరి మునిరత్నంయినారం గారి సిద్ధమ్మకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు..!

**ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి**



చంద్రగిరి పట్టణంలోని కావమ్మ గుడి వీధికి చెందిన పండ్లూరి మునిరత్నంమరియు రెడ్డివీధికి చెందిన నారంగారి సిద్ధమ్మ గత పది రోజులు క్రితం ఆకస్మికంగా మృతి చెందారు. ఆదివారం జరిగిన దశ దిన కర్మక్రియలకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరై వారి చిత్ర పటాలు కు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిద్ధమ్మ కుమారుడు నారంగారి మదన్ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతు దారు పండ్లూరి మునిరత్నం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంగాలపల్లి చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు**



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం జంగాలపల్లి చెరువును, పల్లం చెరువును, పరిశీలించిన తిరుపతి జిల్లా కలెక్టర్. చెరువు నీటి నిల్వ సామర్థ్యం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి, తహశిల్దార్ భార్గవి, ఎంపీడీవో సౌభాగ్యమ్మ, ఇతర అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## లవ్ ఇన్ యాక్షన్ ట్రస్ట్, డేవిడ్ అండ్ లాయిస్ రీస్ హాస్పిటల్ క్యాంపస్

**ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు**



ప్రత్యేకమైన పిల్లలకు పోషకహర అవగాహనా కార్యక్రమం లవ్ ఇన్ యాక్షన్ ట్రస్ట్ చెన్నై వారి ద్వారా డేవిడ్ అండ్ లాయిస్ రీస్ హాస్పిటల్ క్యాంపస్ ఏర్పేడు నందు నిర్వహించడం జరిగింది. ఇక్కడ గత 20 సంవత్సరాల నుండి ఈ పిల్లలకు రెండు సంవత్సరాల వయసు నుండి 18 సంవత్సరాల వయస్సు పిల్లల వరకు ఆహార పదార్థాలను 20 రకాలకు పైగా ప్రతిదీ ఒక కిలో చొప్పున పప్పుదినుసులను, పండ్లు, కోడిగుడ్లు, ప్రయాణ ఖర్చులు, ఆటలు, పాటలు, డాన్సులు క్రమశిక్షణతో కూడిన అలవాట్లను చదువు పై ఆసక్తిని పెంచుతూ..ఈ పిల్లలకు, నైతిక విలువలను అసాజానకమైన జీవితం పై ఆసలు కలిగిస్తూ వీరిని వీరి కుటుంబ సభ్యులను ముందుకు నడిపిస్తున్నారు. సంస్థ వ్యవస్థాపకులు విమలా రీస్, ఎంరీస్ రీస్ దంపతులు, మరియు వారి సిబ్బంది. 62 మంది పిల్లలుకు ఈ పోషకాహారాంను అందించడం జరిగింది. వీరితో పాటు వీరి సంరక్షకులు కూడా హాజరై సంతోషించారు. 11 మంది పిల్లలకు జన్మదినోత్సవం జరపడం కేక్ కట్ చేసి నూతన వస్త్రాలు ఇవ్వడం జరిగింది. మధ్యాహ్నం సహపంక్తి భోజనం దాదాపు పెద్దలు పిల్లలు 200 మందికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలొ తిరుపతి ఏ.ఆర్.టీ సెంటర్ సీనియర్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ ఆనంద రావ్, వీరికి ప్రత్యేకమైన ఆరోగ్య విషయాల పై అవగాహన కలిగించారు.

## విస్తృతంగా రవాణా శాఖ వాహన తనిఖీలు

**13 ప్రైవేట్ బస్సుల స్వాధీనం**

**27 ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు**

**– జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్**




**ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్**

వివిధ ప్రాంతాల నుండి తిరుపతికి వచ్చిన బస్సులను తిరుపతి నగరంలో విస్తృతంగా రవాణా శాఖ, పోలీస్ శాఖ వారు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించామని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఈ వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. బస్సులో అనుకోకుండా సంభవించే అగ్ని ప్రమాదాల నుండి తక్షణమే జాగృతం కాగల అంశాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్బంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ముఖ్యంగా వాహనానికి సంబంధించిన ప్రధాన ధ్రువపత్రాలపై మాత్రమే కాకుండా వాహనంలో ప్రయాణికుల భద్రతకు, వారి సురక్షిత ప్రాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలన్నారు. రాత్రి జరిగిన తనిఖీలలో 27 వాహనాలపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం జరిపిన తనిఖీలలో హైదరాబాద్ ,బెంగుళూరు, సేలం, మధురై, పాండిచ్చేరి, జబల్పూర్, నుండి తిరుపతికి చేరుకున్న 13 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగింద న్నారు. ముఖ్యంగా అగ్ని గుర్తింపు హెచ్చరిక వ్యవస్థ, అగ్ని వ్యాప్తి తగ్గింపు వ్యవస్థ వాహనాల్లో లేని కారణంగా 13 వాహనాలపై కేసులు నమోదు చేసుకుని వాహనాలను స్వాధీన పరుచుకుని మంగళం ఆర్టీసీ డిపోకు తరలించామన్నారు. ఈ తనిఖీలలో పోలీస్ అధికారులు అగ్నిమాపక నియంత్రణ పరికరం, అత్యవసర ద్వారం ప్రతి వాహనంలో మోటారు వాహన నియమ నిబంధనలను అనుసరించి ఉన్న విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ప్రయాణికుల భద్రతా దృష్ట్యా ఏప్రిల్ 2019 తర్వాత రిజిస్టర్ అయిన బస్సులకు అగ్ని గుర్తింపు హెచ్చరిక వ్యవస్థ, ఉండాలని , అక్టోబర్ 203 నుండి రిజిస్టర్ అయిన వాహనాలకు అగ్ని వ్యాప్తి తగ్గింపు వ్యవస్థ ఉండాలని బస్సు యజమానులు ఈ విషయం గమనించాలని జిల్లా రవాణా శాఖ అధికారి తెలియజేశామన్నారు. ఈ తనిఖీలలో అదనపు ఎస్పీ శ్రీ రవి మనోహరాచారి, నగర డిఎస్పి భక్తవత్సలం, ట్రాఫిక్ డిఎస్పి భక్తవత్సలం, సీఐలు మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, మోహన్ కుమార్ ఆంజనేయ ప్రసాద్, ఆంజనేయ వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

**ఎంపీడీవో వెంకటరత్నమ్మ, తహసిల్దార్ శ్రీదేవి**



**ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ**

మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో వెంకటరత్నమ్మ సూచించారు. మండలంలోని ఉన్నతాధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. తుఫాన్ సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా ఇళ్ల బయటకు వెళ్లకూడదని సూచించారు. తక్కువ స్థాయిలో ఉన్న గ్రామాల్లో వర్షపునీరు నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థను ముందుగానే పరిశీలించాలని సూచించారు. అత్యవసర సేవా బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, లైన్ సిబ్బంది గ్రామ స్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.తుఫాన్ సమయంలో విద్యుత్, తాగునీరు, రహదారుల మరమ్మత్తుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలు అధికారుల సూచనలను పాటించాలని ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం మండల కేంద్రంలో వర్షపాతం నమోదు కాలేదు. సముద్ర తీర ప్రాంతాల పరిస్థితులను అధికారులు నిశితంగా గమనిస్తున్నారు. మండల ప్రధాన కార్యాలయంలో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు హాజరై చర్యలు సమీక్షించారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్నప్పటికీ కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారని లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న వారు వరద ప్రవాహం ఎక్కువగా వస్తే పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని తెలిపారు. అప్రమత్తతతోనే ప్రమాదాలను నివారించవచ్చని ఎంపీడీవో వెంకటరత్నమ్మ అన్నారు. ప్రజల భద్రతకే ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆమె తెలిపారు.

## గురు ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు



**ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రూరల్ మండలం కెపి చింతల గ్రామానికి చెందిన బండారు గురు ప్రసాద్ స్వర్గస్తులయ్యారు. వీరి భౌతికాయానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు...

## వైసిపి ప్రజా ఉద్యమం పోస్టర్ ను ఆవిష్కరణ



**ఉమ్మడి జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి ఉన్నం.వాసుదేవ నాయుడు**

**ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు**

వైసిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనల మేరకు మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం పోస్టర్ ను ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం.వాసుదేవ నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డాక్టర్ కోగిల.సుబ్రమణ్యం, కోవి చంద్రయ్య నాయుడు, శ్రీరాములు రెడ్డి, రవీంద్ర నాయుడు, గంగాధరం, అల్లయ్య, గిరిధర్ రెడ్డి, వెంకీ, పెరుమాళ్ రెడ్డి, సునీల్ చంగళ రాయులు, గంగయ్య, వెంకట ముని రెడ్డి, నాగూర్, ఆనంద్, గిరి, వినోద్, నవీన్, తదితర నాయకులు ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎక్స్ సర్పంచ్ గంగయ్య కుమారుడు వెంకటేష్ మృతి

**పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్**



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రూరల్ కొనతనేరి గ్రామానికి చెందిన ఎక్స్ సర్పంచ్ గంగయ్య కుమారుడు వెంకటేష్ యాక్సిడెంట్లో మృతి చెందారు. నేడు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని తెలిపారు. నివాళులర్పించిన వారిలో రమణయ్య నాయుడు, తిరుపాలు, శీను, మణి, కె.ముకుందం, వెంకటసుబ్బయ్య, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఉరుస్తున్న భవనం పై కలెక్టర్ దృష్టి తాత్కాలిక మార్పుకు ఆదేశాలు

**ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు**



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని తొట్టంబేడు తహశిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి లతో కలిసి పరిశీలించారు. తహశిల్దార్ కార్యాలయం పూర్తిగా ఉరుస్తున్న నేపథ్యంలో ఆ కార్యాలయ భవనాన్ని సమీపంలోని సమగ్ర శిశు పథక కార్యాలయంలోకి తాత్కాలికంగా మార్పు చేసి కార్యకలాపాలు కొనసాగించాలి అని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశిల్దార్ భారతి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677